PRGI NO : TGTEL/26/A2002
EDITOR: PEMBI MAHENDHAR


# నవగీతం

NAVAGEETAM DINAPATHRIKA
తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | సంపుటి : 1 | సంచిక : 70 | పేజీలు : 8 | శనివారం 8 ఆగస్టు 2026 | వెల : 4/-




## చేనేత రంగానికి ఎల్లప్పుడూ ప్రభుత్వ మద్దతు



- 'ఆత్మనిర్భర్ భారత్' కల సాకారానికి ఇదొక మూలస్తంభం
- సోషల్ మీడియాలో మరో కొత్త వీడియో విడుదల చేసిన మోదీ
- చేనేత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని పిలుపు
- దేశంలోని నేతన్నల కుటుంబాలకు మద్దతివ్వాలని సూచన
- చేనేతకు స్వాతంత్ర్య పోరాటంతో బలమైన అనుబంధం ఉంది

## ఉగ్రవాద రహిత వాతావరణంలోనే పాక్‌తో సంబంధాలు ముందుకు సాగుతాయి



- లోక్‌సభలో కేంద్రం స్పష్టం
- పుల్వామా ఉగ్రదాడి అనంతరం, పాకిస్థాన్‌కు ఇచ్చిన అత్యంత ప్రాధాన్యాన్ని భారత్ ఉపసంహరించుకుందన్న విదేశాంగ శాఖ
- పహల్గాం దాడికి బదులుగా కఠినమైన నిర్ణయాలు తీసుకుందని తెలిపిన జైశంకర్

## ఈ 20 పెట్రోల్ చాలా పెద్ద సమస్య



- ఇది ప్రజల వాహనాలను నాశనం చేస్తోంది: రాహుల్
- ఈ 20 పెట్రోల్‌కు వ్యతిరేకంగా ఆందోళనకు సిద్ధమవుతున్న కాంగ్రెస్
- వాహనాలు నాశనమవుతున్నాయని రాహుల్ మండిపాటు
- ప్రజల డబ్బును కేంద్రప్రభుత్వం లూటీ చేస్తోందని విమర్శలు



## ఈదురుగాలులతో భారీ వర్షాలు

- ఆ జిల్లాలకు భారీ వర్ష సూచన
- ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు భారీ వర్ష సూచన
- మూడు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసిన వాతావరణ శాఖ
- రాష్ట్రవ్యాప్తంగా ఈదురుగాలులతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షసూచన
- ఈనెల 13 తర్వాత అల్పపీడనం ఏర్పడే అవకాశం

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వ్షతావరణ కేంద్రం ప్రకటించింది. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ అధికారి రాఘవేంద్రరాజు తెలిపారు. ఈ మేరకు ఆ మూడు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను జారీ చేసినట్లు పేర్కొన్నారు. తెలంగాణ, రాయలసీమ, ఉత్తర తమిళనాడు వైపుగా కన్వర్జన్స్ జోన్ ఏర్పడిందని హైదరాబాద్ - మిగతా3లో

## కృత్రిమ మేధతో జీఎస్టీ లోపాలకు

# అడ్డుకట్ట

- సీఎం రేవంత్‌రెడ్డితో భేటీలో ఆర్థికవేత్త అరవింద్ సుబ్రమణియన్
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మరింత మెరుగుపరచడంపై సుదీర్ఘ చర్చ
- ఆదాయ పెంపు మార్గాలపై సీఎం, అధికారులకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్
- సులభతర వాణిజ్యం మెరుగుపరిచేలా టెక్నాలజీ వినియోగించాలని సిఫార్సు
- బార్ అండ్ రెస్టారెంట్లలో విక్రయించే లిక్కర్‌పై వ్యాట్ విధించాలని సూచన
- వ్యాపారాలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని వెల్లడి



హైదరాబాద్

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో కృత్రిమ మేధ (ఏఐ)ని ఉపయోగించడం ద్వారా ఖజానాకు మరింత ఊతం తీసుకురావచ్చని ప్రముఖ ఆర్థికవేత్త అరవింద్ సుబ్రమణియన్ సూచించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మరింత మెరుగుపర్చేందుకు ఏఐ ఆధారిత సమాచారంతో వస్తు సేవల పన్ను (జీఎస్టీ) రాబడులను ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్లేలా సులభతర వ్యవస్థను తీసుకురానున్నట్లు ఆయన వెల్లడించారు. మర్రి చెన్నా రెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసీఆర్‌హెచ్ఆర్డీ)లోని బోధి పెవిలియన్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో శుక్రవారం సాయంత్రం అరవింద్ సుబ్రమణియన్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతంపై - మిగతా3లో



## భయపడొద్దు, నేనున్నాను

- టీఎంసీ–శివసేన రెబల్స్‌కు ప్రధాని మోదీ భరోసా
- ఎన్డీఏ కొత్త ఎంపీలతో ప్రధాని మోదీ బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్
- టీఎంసీ, శివసేన రెబల్ ఎంపీలకు అభయమిచ్చిన ప్రధాని
- "ఆందోళన వద్దు, నేను మీతో ఉన్నాను" అంటూ భరోసా
- పార్లమెంటు కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనాలని ఎంపీలకు సూచన




## ప్రశాంత్ కిశోర్‌తో డిప్యూటీ సీఎం సునేత్ర పవార్ భేటీ

- ప్రశాంత్ కిశోర్‌తో భేటీ అయిన మహారాష్ట్ర డిప్యూటీ సీఎం సునేత్ర పవార్
- ముంబైలోని ఆమె నివాసంలో గంటలపాటు సాగిన రహస్య చర్చలు
- కూటమిలో చీలికలు తెచ్చే పనులు చేయవద్దని బీజేపీ నేత హెచ్చరిక
- పార్టీ బలోపేతం కోసమే భేటీ అని స్పష్టం చేసిన ఎన్సీపీ వర్గాలు

## అన్ని ప్రైవేటు స్కూల్స్ ఫీజుల వివరాలను డిస్‌ప్లే చేయాల్సిందే

- అన్ని ప్రైవేట్, అన్ ఎయిడెడ్ స్కూళ్లకు పాఠశాల విద్యాశాఖ కీలక ఉత్తర్వులు
- స్కూల్ నోటీస్ బోర్డు, వెబ్‌సైట్‌లో ఫీజుల వివరాలు డిస్‌ప్లే చేయాలని ఆదేశం
- నిబంధనలు పాటించని స్కూళ్లకు షోకాజ్ నోటీసులు
- ఫీజుల వివరాలు డిస్‌ప్లే చేయని వారిపై చర్యలు




హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాలల ఫీజుల వ్యవహారంలో పారదర్శకత తీసుకురావడానికి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించిన తరగతి వారీ ఫీజుల వివరాలను ప్రతి ప్రైవేట్ పాఠశాల నోటీసు బోర్డు, పాఠశాల వెబ్‌సైట్‌తో పాటు రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ పోర్టల్లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఫీజులను ఎలా - మిగతా3లో

## వరి వద్దు..

# ప్రత్యామ్నాయ పంటలే మేలు

- జిల్లా నీటిపారుదల సలహా మండళ్ల పునరుద్ధరణ
- ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం
- మంత్రులు ఉత్తమ్, తుమ్మల, జూపల్లి ఉన్నతస్థాయి సమీక్ష
- అధిక నీటి అవసరమున్న పంటలను రైతులు సాగు చేయవద్దు
- ప్రతి పంట కాలానికి ముందు, పంట సీజన్‌లో ఈ మండళ్లు తప్పనిసరిగా సమావేశం కావాలి



హైదరాబాద్

ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతుల ప్రయోజనాల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ జిల్లా నీటిపారుదల సలహా మండళ్లను తక్షణమే పునరుద్ధరించాలనిరాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అటవీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఉన్నతాధికారులతో కలిసి ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా - మిగతా3లో



## ఎఫ్‌సీఆర్ఏ బిల్లు మా అంతర్గత విషయం

- అమెరికాకు భారత్ గట్టి కౌంటర్
- ఎఫ్‌సీఆర్ఏ సవరణ బిల్లుపై అమెరికా ఎంపీ వ్యాఖ్యలను ఖండించిన భారత్
- ఇది పూర్తిగా తమ అంతర్గత వ్యవహారమని స్పష్టం చేసిన విదేశాంగ శాఖ
- విదేశీ నిధుల నియంత్రణపై అమెరికాలోనూ చట్టాలున్నాయని వెల్లడి

నవగీతం
తెలుగు దినపత్రిక
శనివారం
8 ఆగస్టు 2026

# చేనేత రంగానికి ఎల్లప్పుడూ ప్రభుత్వ మద్దతు

చేనేత రంగానికి ప్రభుత్వ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. గ్రామీణ సాధికారత, మహిళల అభివృద్ధి అలాగే ఆత్మనిర్భర్ భారత్ కలను సాకారం చేయడంలో ఇదొక మూలస్తంభంగా అభివర్ణించారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ మోదీ శుక్రవారం ఎక్స్?లో ఒక ట్వీట్? చేశారు. తరతరాలుగా మన సాంప్రదాయాలను కాపాడుకుంటూ వస్తున్న దేశంలోని చేనేత కార్మికులు, కళాకారుల నైపుణ్యాన్ని, సృజనాత్మకతను, వారి అంకితభావాన్ని మోదీ కొనియాడారు.

ప్రజలు తమకు ఇష్టమైన చేనేత దుస్తులు లేదా ఉత్పత్తులను ధరించి, #NationalHandloomDay హాష్‌ట్యాగ్‌తో »GRWMμ (Get Ready With Me) వీడియోలను సోషల్ మీడియాలో పంచుకోవాలని మోదీ ఇప్పటికే పిలుపునిచ్చారు. దీనివల్ల చేనేత రంగంపై ఆధారపడిన ఎంతో మందికి ప్రోత్సాహాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజలను చేనేత వస్త్రాల వైపు ఆకర్షించేందుకు, ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను కొనుగోలు చేయాలని, వాటి వీడియోలను పంచుకోవాలని మోదీ విజ్ఞప్తి చేశారు. గురువారం రాత్రి ఇన్‌స్టాగ్రామ్ వీడియో ద్వారా ఇందుకు సంబంధించి ఓ వీడియో పోస్టు చేశారు. చేనేత దినోత్సవ వేడుకలు నేత కార్మికులకు, చిరు వ్యాపారులకు చేయూతనివ్వడమేనని ఆయన పేర్కొన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని ప్రతిఏటా ఆగస్టు 7న జరుపుకొంటారు. స్వదేశీ వస్తువులను ప్రోత్సహించి, స్వావలంబనను పెంపొందించడం కోసం గుర్తుగా 1905 నాటి స్వదేశీ ఉద్యమానికి ఇది గుర్తుగా



నిలిచింది.

**'చేనేతకు స్వాతంత్ర్య పోరాటంతో బలమైన అనుబంధం ఉంది'**

మరోవైపు, చేనేతకు భారత స్వాతంత్ర్య పోరాటంతో బలమైన అనుబంధం ఉందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. 1905 ఆగస్టు 7న స్వదేశీ ఉద్యమం అధికారికంగా ప్రారంభమైందని, బంగాల్ విభజనకు నిరసనగా మొదలైన ఈ ఉద్యమం, స్వదేశీ వస్తువులు, స్వదేశీ పరిశ్రమలు, ముఖ్యంగా దేశంలోని చేనేత కార్మికులను ప్రోత్సహించడాన్ని లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. రాష్ట్రపతి భవన్ సాంస్కృతిక కేంద్రంలో జరిగిన 12వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను ఉద్దేశించి ముర్ము ప్రసంగించారు.

అదేవిధంగా, చేనేత రంగంలో అత్యున్నత పౌరపురస్కారంగా పరిగణించే సంత్? కబీర్? చేనేత అవార్డులను ముగ్గురు కళాకారులను రాష్ట్రపతి అందజేశారు. శతాబ్దాల కాలంనాటి నేత సంప్రదాయాలను పరిరక్షిస్తున్న కళాకారులను గౌరవిస్తూ ఈ అవార్డులను బహుకరించారు. 22 మంది నేత కార్మికులు, డిజైనర్లు, సహకార సంఘాలు, పారిశ్రామికవేత్తలకు జాతీయ చేనేత అవార్డులు 2025ను ప్రదానం చేశారు. బిచిత్‌పార్ ఖాదీ చీరను నేసినందుకు గానూ ఒడిశాకు చెందిన రామ్ మెహర్ అవార్డును అందజేయగా, ముగా సిల్క్ చీరకు అవార్డును అసోంకు చెందిన రునిమా చేతియా చౌధురి అందుకున్నారు. అలాగే, ఉత్తర్?ప్రదేశ్‌కు చెందిన షా మహమ్మద్ అన్సారీ అరుదైన జర్బఫ్ట్ శౌతమ్బరి అవధ్ జమ్దాని చీరతో చేసిన తన పనికి గుర్తింపు పొందారు. మిగిలిన 19 మందికి వీవింగ్ (నేత), డిజైన్ డెవలప్‌మెంట్, మార్కెటింగ్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ వంటి వివిధ విభాగాల్లో జాతీయ చేనేత అవార్డులను బహుకరించారు.

**చేతివృత్తి మన సంస్కృతి సంప్రదాయాలకు ఒక రూపం**

ఇదిలా ఉండగా, చేతివృత్తి కేవలం ఉపాధికి సంబంధించిన అంశం కాదని, అది మన సంస్కృతి సంప్రదాయాలకు రూపమని అని అరుణాచల్ ప్రదేశ్? ముఖ్యమంత్రి పెమా ఖండూ ఉద్ఘాటించారు. చేనేత వారసత్వానికి సజీవ రూపమని, ఈ రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం దశాబ్ద కాలంగా కృషి చేసిందని ఆయన పేర్కొన్నారు. నైపుణ్యాభివృద్ధి, డిజిటల్? కార్యక్రమాల ద్వారా 77,000 మంది చేనేత కార్మికులు సాంప్రదాయ హస్తకళలను కాపాడుతూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతాన్ని ఇస్తున్నారని పేర్కొన్నారు. దేశీయ చేనేత వస్త్రాలు, జీఐ-ట్యాగ్ ఉన్న ఉత్పత్తులను మార్కెట్లలోకి చేరవేస్తున్నారని తెలిపారు.

# ఉగ్రవాద రహిత వాతావరణంలోనే పాక్‌తో సంబంధాలు ముందుకు సాగుతాయి

ఉగ్రవాద రహిత వాతావరణంలోనే పాకిస్థాన్‌తో సంబంధాలు ముందుకు సాగుతాయని భారత్ స్పష్టం చేసింది. పాక్? ఇప్పటికీ ఉగ్రవాదాన్ని ఒక ప్రభుత్వ విధానంగా వాడుకుంటూ సరిహద్దు ఉగ్రవాదానికి పాల్పడుతోందని కేంద్రం పార్లమెంట్?కు శుక్రవారం తెలియజేసింది. ఈ మేరకు లోక్?సభలో ఒక లిఖిత పూర్వక సమాధానంలో విదేశాంగ మంత్రి జైశంకర్ తెలిపారు. 2019లో జరిగిన పుల్వామా ఉగ్రదాడి అనంతరం, పాకిస్థాన్?కు ఇచ్చిన అత్యంత ప్రాధాన్యాన్ని భారత్ ఉపసంహరించుకుందని, పాకిస్థాన్?లో తయారయ్యే లేదా అక్కడి నుంచి ఎగుమతి అయ్యే వస్తువులపై సుంకాన్ని 200 శాతానికి పెంచిందని తెలిపారు. అలాగే, 2025 ఏప్రిల్ 22న పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు జరిపిన పహల్గాం దాడికి బదులుగా భారత్ కఠినమైన నిర్ణయాలు తీసుకుందని జైశంకర్ చెప్పారు. సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయడం, అట్టారీ చెక్- పోస్ట్ మూసివేయడం, వీసాలపై ఆంక్షలు విధించడం, రెండు దేశాల్లోని రెస్పెక్టివ్ మిషన్లలో అధికారుల సంఖ్యను తగ్గించడం వంటి చర్యలను భారత్ తీసుకుందని తెలిపారు. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత జమ్ముకశ్మీర్‌లోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలను లక్ష్యంగా భారత సైన్యం సైనిక చర్యకు దిగిందని గుర్తుచేశారు.

ప్రస్తుతం భారత్, పాక్? దేశాలు ఒకరి రాజధానిలో మరొకరు తమ దౌత్య కార్యాలయాలను నిర్వహిస్తున్నాయని తెలిపారు. సైనిక పరంగా డీజీఎంఓ స్థాయి చర్చలు, బాలిస్టిక్ క్షిపణుల



ప్రయోగ పరీక్షలకు సంబంధించిన ముందస్తు సమాచారం పంచుకోవడం, ఇరు దేశాల ఆధీనంలో ఉన్న అణు కేంద్రాలు, ఖైదీల జాబితాల వంటి అంశాలపై ఇరుపక్షాల మధ్య చర్చలు, సంప్రదింపులు జరుగుతున్నాయని వెల్లడించారు. సరిహద్దు ఉగ్రవాదం, దాని మౌలిక సదుపాయాలపై తగిన విధంగా భారత్ స్పందిస్తోందని తెలిపారు.

**ఆపదలో ఉన్న వారి కోసం 'వన్ స్టాప్ సెంటర్ల'**

ఇదిలా ఉండగా, దేశవ్యాప్తంగా హింసకు గురైన లేదా ఆపదలో ఉన్న మహిళలకు సహాయం చేయడానికి ప్రభుత్వం 1,000కి పైగా 'వన్ స్టాప్ సెంటర్ల'ను ఏర్పాటు చేసిందని ప్రభుత్వం శుక్రవారం లోక్‌సభకు తెలియజేసింది. సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ డింపుల్ యాదవ్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా, మహిళా, శిశు అభివృద్ధి శాఖ సహాయ మంత్రి సావిత్రి ఠాకూర్ మాట్లాడారు. 2015 ఏప్రిల్?లో ఈ కార్యక్రమం ప్రారంభమైనప్పటి నుంచి 2026 జూన్ వరకు, దేశవ్యాప్తంగా ఈ కేంద్రాల ద్వారా 15 లక్షల మందికి పైగా మహిళలకు సాయం పొందారని తెలిపారు. జిల్లా, రాష్ట్ర జాతీయ స్థాయిల్లో మిషన్ శక్తి కింద ఉన్న పథకాల పనితీరును రియల్? టైమ్?లో పర్యవేక్షించడానికి వీలుగా మంత్రిత్వ శాఖ 'మిషన్ శక్తి డాష్‌బోర్డ్'ను రూపొందించిందని ఆమె పేర్కొన్నారు. కాగా, 'మిషన్ శక్తి' మార్గదర్శకాల ప్రకారం, దేశవ్యాప్తంగా ప్రైవేట్, బహిరంగ ప్రదేశాల్లో హింసను ఎదుర్కొంటున్న లేదా ఆపదలో ఉన్న మహిళలకు ఒకే చోట తక్షణ సహాయం అందించడం ఈ వన్? స్టాప్? సెంటర్ల ముఖ్య ఉద్దేశం. మరోవైపు, భూగర్భ జలాలకు సంబంధించి కీలక సమాచారాన్ని కేంద్రం పార్లమెంట్?కు తెలిపింది. 26 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 502 జిల్లాల్లో, భూగర్భ జలాల్లో అనుమతించదగిన పరిమితి కంటే ఎక్కువ నైట్రేట్ స్థాయిలను సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్ (జ+ఔదీ) గుర్తించినట్లు పేర్కొంది. జ+ఔదీ 2025 వార్షిక భూగర్భ జల నాణ్యతా నివేదికను ఉటంకిస్తూ, రసాయనాలు, ఎరువుల శాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్ లోక్‌సభకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో పలు కీలక సమాచారాన్ని అందించారు. విశ్లేషించిన భూగర్భ జల నమూనాలలో 20.71 శాతం అనుమతించదగిన పరిమితిని మించి నైట్రేట్ గాఢతలు ఉన్నట్లు తెలిపారు.

# ఈ 20 పెట్రోల్ చాలా పెద్ద సమస్య

ఈ20 పెట్రోల్‌కు వ్యతిరేకంగా విపక్షాల ఆందోళన ఉద్ధృతమవుతోంది. ఇది చాలా పెద్ద సమస్య అని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఇథనాల్ కలిసిన పెట్రోల్ ప్రజల జేబులకు చిల్లులు వేయడంతోపాటు వాహనాలను నాశనం చేస్తోందని విమర్శించారు. "దాల్ మే కుచ్ కాలా హై" (ఏదో అనుమానాస్పదంగా ఉంది) అనే హిందీ సామెతను ప్రస్తావించారు. దేశవ్యాప్తంగా భారీ స్థాయిలో అవినీతి జరుగుతోందని రాహుల్ ఆరోపించారు. ఎక్స్‌లో ఓ వీడియోను షేర్ చేసిన రాహుల్‌గాంధీ, కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశంలో ఎక్కడ చూసినా అవినీతి రాజ్యమేలుతోందన్నారు. ప్రజల వాహనాలను నాశనం చేయటమే కాకుండా వారినుంచి నేరుగా దోచుకుంటున్న జు-20 ఇంధన వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీ పెద్దఎత్తున పోరాటం చేస్తుందని రాహుల్ గాంధీ తెలిపారు. పరిపాలనా సమస్యలు, అవినీతి కేసుల సంఖ్య అధికంగా ఉన్నందున, రాజకీయ ప్రచారాలు సమస్యలకు ఒక నిర్దిష్ట క్రమంలో ప్రాధాన్యం ఇవ్వాలని రాహుల్ అన్నారు. "ఇది క్రమపద్ధతికి సంబంధించిన విషయం. ఏ ప్రచారంలోనైనా, మనం పనుల క్రమాన్ని నిర్ణయించుకోవాలి. ప్రస్తుతం మన సమస్య ఏమిటంటే, అవినీతి ఎంతగా పెరిగిపోయిందంటే, మనం క్రమబద్ధీకరించాల్సిన సమస్యల జాబితా చాలా పెద్దదిగా ఉంది" అని గాంధీ అన్నారు. ఈ 20 ఇంధన విధానాన్ని పరిష్కరించడానికి తమ ప్రాధాన్య జాబితాలో పైకి తీసుకువస్తున్నట్లు ఆయన సంకేతం ఇచ్చారు. "బాధ పడకండి మేము ఈ సమస్యను భారీ స్థాయిలో చేపట్టబోతున్నాం. ఎందుకంటే ఇది ప్రజల కార్లను నాశనం చేస్తోంది. ప్రజల స్కూటర్లను నాశనం చేస్తోంది. ప్రజల జీవితాలను నాశనం చేస్తోంది" అని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా 20 శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్‌ను విడుదల చేయడంపై కొనసాగుతున్న వివాదం మధ్య ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

**ఎలాంటి ముప్పు లేదని కేంద్రం స్పష్టం**

మరోవైపు 20శాతం ఇథనాల్ కలిపిన ఇంధనమైన జు20 పెట్రోల్ వల్ల ఇంజిన్‌కు విస్తృత నష్టం లేదా అసాధారణ ముప్పు పడుతుందనడానికి ఆధారాలు ఏవీ లేవని కేంద్ర ప్రభుత్వం, ఆటోమోటివ్ సంస్థలు స్పష్టం చేశాయి. మైలేజీ తగ్గడం,



విడిభాగాల అరుగుదలపై సోషల్ మీడియాలో ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో, అనుకూలమైన వాహనాలకు ఈ ఇంధనం సురక్షితమేనని అధికారులు స్పష్టం చేశారు. ఎలాంటి వ్యవస్థాగత వైఫల్యాలు లేకుండా 3 కోట్లకు పైగా కార్లు, 20 కోట్ల ద్విచక్ర వాహనాలు ఈ మిశ్రమ ఇంధనంతో నడిచాయని పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ పేర్కొంది. కొన్ని పాత లేదా ఆప్టిమైజ్ చేయని ఇంజిన్లలో ఇంధన సామర్థ్యంలో 3% నుంచి 5% వరకు స్వల్ప తగ్గుదల ఉందని అధికారులు అంగీకరించారు.

**కేవలం నాలుగు కల్తీ కేసులు మాత్రమే వచ్చాయి : పూరి**

ఇదిలా ఉండగా, ఈ 20 పెట్రోల్‌పై కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి శుక్రవారం కీలక వ్యాఖ్యలు చేశారు. జూలై 28న ఒక పారిశ్రామిక సంస్థ లేఖ రాసిన తర్వాత లేవనెత్తిన ఆందోళనలకు స్పందిస్తూ, వాస్తవానికి రెండు వారాల ముందే విస్తృతమైన పరీక్షలు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ప్రత్యేక పరీక్షా బృందాలను ఉపయోగించి దేశవ్యాప్తంగా ఉన్న పెట్రోల్ స్టేషన్ల నుంచి ప్రతిరోజూ సుమారు 2,000 నమూనాలను సేకరిస్తున్నాయని తెలిపారు. రోజుకు ఆరు నుంచి ఏడు కోట్ల మంది వినియోగదారులకు సేవలు అందిస్తున్న భారత్?లోని 1,07,000 రిటైల్ ఔట్‌లెట్లలో కేవలం నాలుగు కల్తీ కేసులు మాత్రమే వచ్చాయని పేర్కొన్నారు. కానీ, కొన్ని వర్గాలు ఈ ఫలితాలను సందర్భం లేకుండా ప్రదర్శిస్తున్నాయని సూచించారు. భారతదేశ రిటైల్ ఇంధన నెట్‌వర్క్ 2014లో 52,000 ఔట్‌లెట్ల నుంచి నేడు సుమారు 1,07,000కు విస్తరించిందని చెప్పారు. వంటగ్యాస్‌పై సుంకం విధించే అవకాశం ఉందంటూ వస్తున్న వదంతులను ఆయన తోసిపుచ్చారు. ప్రస్తుతానికి ప్రభుత్వం అలాంటి ప్రతిపాదనను పరిశీలించడం లేదని స్పష్టం చేశారు. ఏడో సీఐఐ అంతర్జాతీయ ఇంధన సదస్సులో మాట్లాడిన పూరి ఈ మేరకు వ్యాఖ్యానించారు. "ఎవరో రాస్తారు, వదంతులు వ్యాప్తి చేస్తారు. ఆ తర్వాత నన్ను స్పందించమని అడుగుతారు. ఇది సరికాదు. ఇది న్యాయం కాదు. మీ దగ్గర ఏదైనా పక్కా సమాచారం ఉంటే, నాకు చెప్పండి. కానీ నాకు అలాంటి ప్రతిపాదన గురించి తెలియదు." అని పూరి అన్నారు.

ఇటీవలి ప్రపంచ అంతరాయాల సమయంలో కూడా భారతదేశ ఇంధన రిటైల్ నెట్‌వర్క్ పూర్తిగా నిలకడగా ఉందన్నారు. దీనికి వైవిధ్యభరితమైన ముడి చమురు సేకరణ, పటిష్టమైన మౌలిక సదుపాయాలు, విశ్వసనీయమైన అంతర్జాతీయ భాగస్వామ్యాలు, సాంకేతిక ఉన్నతీకరణలు, వ్యూహాత్మక నిల్వలే కారణమన్నారు. భారతదేశం ప్రస్తుతం సుమారు 74 రోజుల రిజర్వ్ సామర్థ్యాన్ని కలిగి ఉందని తెలిపారు. భారతదేశం ఇప్పుడు ప్రపంచంలో మూడో అతిపెద్ద ఇంధన వినియోగదారు, దిగుమతిదారుగా అలాగే నాల్గో అతిపెద్ద రిఫైనర్‌గా ఉందన్నారు. ఇంధన డిమాండ్ ప్రపంచ సగటు కంటే సుమారు మూడు రెట్లు వేగంగా పెరుగుతోందని పూరి పేర్కొన్నారు.

## బీజేపీ, ఆరెస్సెస్ మధ్య సమన్వయం కొరవడింది

బీజేపీ, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్) మధ్య సమన్వయం లోపించిందని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే విమర్శించారు. జెన్-జీ యువతపై ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలను బీజేపీ నేతలు పరిగణనలోకి తీసుకోవాలని ఆయన సూచించారు. శుక్రవారం మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ముంబైలో జెన్-జీ, జెన్-ఆల్ఫా విద్యార్థులతో జరిగిన కార్యక్రమంలో మోహన్ భగవత్ చేసిన ప్రసంగాన్ని ఈ సందర్భంగా దీప్కే ప్రస్తావించారు. "నిరసనలు తెలుపుతున్న జెన్-జీ యువత దేశ వ్యతిరేకులు కాదు, వారి ఆందోళనల్లో నిజాయతీ ఉంది, వారికి నిరసన తెలిపే హక్కు ఉంది" అని మోహన్ భగవత్ స్పష్టం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. బీజేపీకి మార్గదర్శిగా ఉన్న భగవత్ మాటలను ఆ పార్టీ నాయకత్వం వినాలని హితవు పలికారు. గతంలో జంతర్ మంతర్ వద్ద నిరసనలు జరిగినప్పుడు బీజేపీ నేత నితిన్ నబిన్ ఆందోళనకారులను 'వైరస్' అని, కేంద్ర మాజీ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ 'ఉగ్రవాదుల బీ టీమ్' అని వ్యాఖ్యానించిన విషయాన్ని అభిజిత్ దీప్కే గుర్తు చేశారు. వారి మార్గదర్శి మాటలనే బీజేపీ నేతలు ఖాతరు చేయకపోవడం సరికాదని ఆయన అన్నారు. ఈ అంశంపై మోహన్ భగవత్ నేరుగా బీజేపీ నాయకత్వంతో మాట్లాడాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ భిన్నమైన వైఖరులు విస్తృత సంఘ్ పరివార్‌లో ఉన్న అంతర్గత విభేదాలను సూచిస్తున్నాయని అభిజిత్ దీప్కే పేర్కొన్నారు. తమ పార్టీ ఏ రాజకీయ భావజాలానికి కట్టుబడి ఉండదని, కేవలం దేశం, యువతకు సంబంధించిన సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే బృందంగా పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## భయపడొద్దు, నేనున్నాను:

ప్రధాని నరేంద్ర మోదీ ఎన్డీయేలోని నూతన మిత్రపక్షాలకు, ముఖ్యంగా తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ), శివసేన (ఉద్ధవ్ వర్గం) నుంచి వచ్చిన రెబల్ ఎంపీలకు కీలక భరోసా ఇచ్చారు. "ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, నేను మీకు అండగా ఉంటాను" అని ఆయన అభయమిచ్చారు. శుక్రవారం ఉదయం తన నివాసంలో సుమారు 45 మంది ఎన్డీయే ఎంపీలతో ఏర్పాటు చేసిన అల్పాహార సమావేశంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాలకు పదేపదే అంతరాయం కలుగుతున్న నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సమావేశంలో తృణమూల్ రెబల్స్‌తో ఏర్పడిన నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎన్‌సీపీఐ), ఉద్ధవ్ ఠాక్రే వర్గం నుంచి ఏక్‌నాథ్ షిండే వర్గంలో చేరిన శివసేన ఎంపీలు, ఎన్సీపీ (అజిత్ పవార్) సభ్యులు పాల్గొన్నారు. సభలో గందరగోళం కారణంగా కొత్త ఎంపీలకు మాట్లాడే అవకాశం రాకపోవడం అన్యాయమని ప్రధాని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, పార్లమెంటును ప్రజాస్వామ్య దేవాలయంగా అభివర్ణించారు. సభా కార్యకలాపాలు సజావుగా సాగాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు. పార్లమెంటు చరిత్రను అధ్యయనం చేసి, చర్చలకు సిద్ధం కావాలని ఎంపీలకు సూచించారు. రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం పురోగమిస్తుందని పేర్కొంటూ, తమ నియోజకవర్గాల అభివృద్ధి పనుల నిమిత్తం నేరుగా ప్రధానమంత్రి కార్యాలయాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. "ఎన్డీయే ఒక కుటుంబం. కూటమిలోని ప్రతి పార్టీకి, ప్రతి ఎంపీకి తగిన గౌరవం ఉంటుంది. నేను ప్రతి ఎంపీకి అండగా ఉంటాను" అని మోదీ హామీ ఇచ్చారు. అనంతరం ఆయన ప్రతి ఒక్కరితో వ్యక్తిగతంగా మాట్లాడారు. ముఖ్యంగా మహారాష్ట్రకు చెందిన షిండే వర్గం ఎంపీలతో మరాఠీలో సంభాషించడం విశేషం.

## ఎఫ్‌సీఆర్‌ఏ బిల్లు మా అంతర్గత విషయం



విదేశీ విరాళాల నియంత్రణ సవరణ బిల్లు-2026 (ఖీజ=ూ)పై అమెరికా కాంగ్రెస్ సభ్యుడు చేసిన విమర్శలను భారత విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. ఇది పూర్తిగా తమ అంతర్గత వ్యవహారమని, దీనిపై ఇతరుల వ్యాఖ్యలు అనవసరమని స్పష్టం చేసింది. విదేశీ నిధుల నియంత్రణకు సంబంధించి అమెరికాతో సహా ప్రపంచంలోని అనేక దేశాల్లో కఠినమైన చట్టాలు అమలులో ఉన్నాయని ఈ సందర్భంగా గుర్తుచేసింది. అమెరికాకు చెందిన రిపబ్లికన్ పార్టీ ప్రతినిధి రైలీ మూర్ ఆగస్టు 4న మాట్లాడుతూ, ఎఫ్‌సీఆర్‌ఏ బిల్లు క్రైస్తవులపై జరుగుతున్న స్పష్టమైన దాడి అని ఆరోపించారు. ఎఫ్‌సీఆర్‌ఏ రిజిస్ట్రేషన్ రద్దయినా లేదా పునరుద్ధరణ జరగకపోయినా.. చర్చిలు, మతపరమైన స్వచ్ఛంద సంస్థలను ప్రభుత్వం తన నియంత్రణలోకి తీసుకునే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇది భారత్-అమెరికా ద్వైపాక్షిక సంబంధాలపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ విమర్శలపై గురువారం విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందించారు. భారత్‌లో చట్టాల రూపకల్పనకు పటిష్ఠమైన ప్రజాస్వామ్య ప్రక్రియ ఉందని, దేశీయ చట్టాలను సరైన కోణంలో అర్థం చేసుకోవాలని ఆయన సూచించారు. విదేశాల నుంచి వచ్చే విరాళాలను నియంత్రించే 2010 నాటి చట్టానికి సవరణలు చేస్తూ ప్రభుత్వం ఈ కొత్త బిల్లును ప్రతిపాదించింది. దీని ప్రకారం, ఎఫ్‌సీఆర్‌ఏ రిజిస్ట్రేషన్ రద్దయిన లేదా గడువు ముగిసిన సంస్థల ఆస్తులను, విదేశీ విరాళాలను నిర్వహించడానికి ప్రభుత్వం నియమించిన అధికారికి అధికారాలు లభిస్తాయి. అయితే, ప్రార్థనా స్థలాల మతపరమైన స్వభావాన్ని యథాతథంగా కాపాడతామని ఈ బిల్లులో స్పష్టం చేశారు.

## ప్రశాంత్ కిశోర్‌తో డిప్యూటీ సీఎం సునేత్ర పవార్ భేటీ



మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎన్సీపీ అధినేత్రి సునేత్ర పవార్ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్‌తో సమావేశం కావడం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఈ పరిణామంపై అధికార మహాయుతి కూటమిలోని బీజేపీ స్పందించింది. కూటమిలో అనుమానాలకు, విభేదాలకు తావిచ్చే చర్యలకు పాల్పడవద్దని మిత్రపక్షమైన ఎన్సీపీకి పరోక్షంగా హెచ్చరికలు జారీ చేసింది. ముంబైలోని సునేత్ర పవార్ అధికారిక నివాసం 'దేవగిరి'లో గురువారం ఈ భేటీ జరిగింది. ఆమె కుమారుడు, ఎన్సీపీ నేత పార్థ్ పవార్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. గంటల తరబడి సాగిన ఈ చర్చల్లో పార్టీ సంస్థాగత నిర్మాణం, భవిష్యత్ రాజకీయ వ్యూహాలపై మంతనాలు జరిపినట్లు ఎన్సీపీ వర్గాలు వెల్లడించాయి. ఈ ఏడాది జనవరిలో తన భర్త, మాజీ ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ విమాన ప్రమాదంలో మరణించిన తర్వాత సునేత్ర పవార్, ప్రశాంత్ కిశోర్‌తో భేటీ కావడం ఇది రెండోసారి. ఈ భేటీపై మహారాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, బీజేపీ సీనియర్ నాయకుడు చంద్రశేఖర్ బవాన్‌కులే స్పందించారు. "కూటమిలో చీలికలు తెచ్చే ఎలాంటి చర్యలకు పూనుకోవద్దు" అని ఆయన హితవు పలికారు. ఇది ఎన్సీపీ అంతర్గత వ్యవహారమే అయినప్పటికీ, మహాయుతిలోని భాగస్వామ్య పక్షాలన్నీ కూటమి ధర్మానికి కట్టుబడి ఉండాలని, మిత్రపక్షాలను ఇబ్బంది పెట్టే పనులు చేయకూడదని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల బీహార్‌లోని బంకిపుర్ అసెంబ్లీ ఉప ఎన్నికలో ప్రశాంత్ కిశోర్ విజయం సాధించడం గమనార్హం. గత మూడు దశాబ్దాలుగా బీజేపీకి కంచుకోటగా ఉన్న బంకిపూర్ నియోజకవర్గంలో ప్రశాంత్ కిశోర్ గెలుపొందిన నేపథ్యంలో, ఈ భేటీకి మరింత ప్రాధాన్యత ఏర్పడింది. అయితే, పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడం, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటి అంశాలపైనే చర్చించినట్లు ఎన్సీపీ వర్గాలు పేర్కొంటున్నాయి.

నవగీతం
తెలుగు దినపత్రిక
శనివారం
8 ఆగస్టు 2026

# ఈదురుగాలులతో భారీ వర్షాలు

-మొదటిపేజీ తరువాయి

వాతావరణ కేంద్రం అధికారి రాఘవేంద్రరాజు తెలిపారు. దీని కారణంగా నిజామాబాద్‌లో గురువారం భారీ వర్షాలు పడ్డాయని, మిగిలిన జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసినట్లుగా వివరించారు. ఇవాళ కూడా కన్వర్జన్స్? జోన్? కొనసాగుతుందన్నారు. ఇందువల్ల ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో ఒకటి, రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆయన తెలిపారు. హైదరాబాద్?లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో వర్షపాతలోటు -8గా ఉందని రాఘవేంద్రరాజు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో అత్యధికంగా -47శాతం లోటు వర్షపాతం ఉందన్నారు.



**ఈనెల 13 తర్వాత అల్పపీడనం ఏర్పడే అవకాశం**

ఉత్తర భారతదేశంలో ఇప్పటికే ఒక అల్పపీడనం ఏర్పడిందని వాతావరణశాఖ తెలిపింది. దాని ప్రభావం తెలంగాణ రాష్ట్రంపై అంతగా లేదని పేర్కొంది. రాబోవు 13వ తేదీ వరకు ఎలాంటి అల్పపీడనం ఏర్పడే అవకాశం కనిపించట్లేదని ఐఎండీ అధికారి రాఘవేంద్రరాజు వివరించారు. ఈనెల 13వ తేదీ తర్వాత ఒడిశా తీరంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని, అయితే వాటిపై కచ్చితమైన అంచనా లేదని ఆయన వివరించారు. నైరుతి రుతుపవనాలు ప్రస్తుతం బలహీనంగా ఉన్నాయన్నాయి. గాలివేగం ఆధారంగా వాటిస్థితిని తెలుసుకోవచ్చన్నారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా వర్షం పడిందని, అయితే అవి తేలికపాటి జల్లులని ఆయన వివరించారు. దీనిని వీక్‌మాన్‌సూన్‌గా వ్యవహరిస్తారని తెలిపారు. "రాష్ట్రంలో తూర్పు జిల్లాలైన ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మంలలో ఇవాళ ఒకటి, రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. హైదరాబాద్?లో ఒకటి లేదా రెండు చోట్ల మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. తేలికపాటి వర్షాలు సిటీ అంతటా ఉంటాయి. రాష్ట్రంలో వర్షపాత లోటు -8 గా ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో నైరుతి రుతుపవనాలు బలహీనంగా ఉన్నాయి."

**పలుచోట్ల మోస్తరు వర్షం**

హైదరాబాద్? నగరంలో గురువారం సాయంత్రం పలుచోట్ల మోస్తరు వర్షం కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలింనగర్, బేగంపేట్, హైటెక్ సిటీ, రాయదుర్గం, మాదాపూర్, మెహిదీపట్నంలో కురిసిన వర్షానికి ప్రజలు తడిసిముద్దయ్యారు. గచ్చిబౌలి, మణికొండ, ప్యాట్నీ, పంజాగుట్టా, అమీర్‌పేట్, ఎస్?ఆర్నగర్ సహా పలు ప్రాంతాల్లో వర్షం పడింది. రహదారిపై వర్షపునీరు చేరడంతో వాహనాల రాకపోకలకు కొంతమేర అంతరాయం ఏర్పడింది. వాహనదారులు అర్ధరాత్రి వేళ ఇంటికి చేరుకునేందుకు ఇబ్బందిపడ్డారు. రహదారిపై నీరు చేరడంతో నెమ్మదిగా రాకపోకలు జరిగాయి.

**జూన్, జులై నెలల్లో -5 శాతం లోటు**

నైరుతి రుతుపవనాల్లో జూన్, జులై నెలల్లో రాష్ట్రంలో -5 శాతం సగటు లోటు నమోదైంది. ఈ రెండు నెలల్లోనే 357.7 మి.మీ వర్షం కురవాల్సి ఉన్నప్పటికీ, 339.3 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే కురిసింది. ఎల్‌నినో ప్రభావం కారణంగా రాష్ట్రానికి ఈ ఏడాది నైరుతి రుతుపవనాల ఆగమనం ఆలస్యమైంది. వర్షానికి, వర్షానికి మధ్య తీవ్ర అంతరం ఏర్పడటంతో జూన్‌లో 12 శాతం లోటు నమోదవ్వగా, జులైలోనూ భారీగా వర్షపాత లోటు ఏర్పడుతుందని మొదట్లో అంచనా వేశారు. అనుకోకుండా ఒడిశా-బంగాల్ తీరంలో ఏర్పడిన వాయుగుండం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంపై నుంచి ప్రయాణించడం, దానికి అనుబంధంగా ద్రోణి ఏర్పడటంతో ఆ ప్రభావం తెలంగాణ రాష్ట్రంపై పడింది.

# వరి వద్దు.. ప్రత్యామ్నాయ పంటలే మేలు

-మొదటిపేజీ తరువాయి

మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నీటిపారుదల, వ్యవసాయ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఇతర సంబంధిత వర్గాలతో కూడిన జిల్లా నీటిపారుదల సలహా మండళ్లు ప్రతి పంట కాలానికి ముందు, పంట సీజన్‌లో తప్పనిసరిగా సమావేశమై జలాశయాల నీటి నిల్వలు, ఆశించదగిన నీటి ప్రవాహాలు, స్థానిక వర్షపాతం, తాగునీటి అవసరాలు, కమాండ్ ఏరియాల్లోని సాగు పరిస్థితులను సమగ్రంగా సమీక్షించి రైతులకు శాస్త్రీయమైన, విశ్వసనీయమైన మార్గదర్శకాలు ఇవ్వాలని ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వీలైన జిల్లాల్లో రేపటి నుంచే నీటిపారుదల సలహా మండళ్ల సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ మండళ్లు కేవలం నీటి విడుదలలపై నిర్ణయాలు తీసుకునే వేదికలు మాత్రమే కాకుండా రైతులు ఏ పంట వేస్తే భవిష్యత్తులో నష్టపోకుండా ఉంటారో ముందుగానే తెలియజేసే బాధ్యతాయుతమైన వ్యవస్థగా పనిచేయాలని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న జలాశయాల నీటి నిల్వలు, రుతుపవనాల మిగిలిన కాలంలో వర్షపాతం అంచనాలను పరిశీలిస్తే అత్యంత జాగ్రత్తతో పంటల ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు.

నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాజెక్టుల కింద రైతులు వరి వంటి అధిక నీటి అవసరమున్న పంటలను సాగు చేయవద్దని ఆయన స్పష్టంగా హెచ్చరించారు. ఆగస్టు తొలి వారంలో కురిసిన వర్షాలతో కొంత ఉపశమనం లభించినప్పటికీ, ఆ వర్షాలను ఆధారంగా చేసుకుని రైతులు వరి సాగుకు వెళ్లడం సముచితం కాదన్నారు. ఒకసారి తడిపే అవకాశం లభించినా, రెండోసారి నీరు అందించే పరిస్థితి అనిశ్చితంగా మారే అవకాశం ఉందని, ప్రస్తుతం ప్రోత్సహించి రైతులను పంట వేయించి రెండు మూడు నెలల తర్వాత ఇబ్బందులకు గురిచేయడం ప్రభుత్వ ఉద్దేశం కాదని స్పష్టం చేశారు. ప్రతి కమాండ్ ఏరియాలో ఎంత మేరకు సాగునీరు అందించగలమో, ఎక్కడ పరిమితులు ఉన్నాయో కలెక్టర్లు, నీటిపారుదల ఇంజినీర్లు, వ్యవసాయ అధికారులు రైతులకు అధికారికంగా తెలియజేయాలని సూచించారు.



రాష్ట్రంలోని ప్రధాన జలాశయాల ప్రస్తుత పరిస్థితిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. ముఖ్యంగా నాగార్జునసాగర్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టుల్లో నీటి మట్టాలు ఇంకా ఆశించిన స్థాయికి చేరుకోలేదని పేర్కొంటూ, ఆయా కమాండ్ ఏరియాల్లో నేల స్వభావం, నీటి లభ్యత, వ్యవసాయ శాఖ సిఫార్సులను పరిగణనలోకి తీసుకుని తక్కువ నీటి అవసరమున్న ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని ఆయన ఆదేశించారు.

వచ్చే వేసవిలో రాష్ట్రంలో ఎలాంటి తాగునీటి సంక్షోభం తలెత్తకుండా ఇప్పటి నుంచే అవసరమైన నీటి నిల్వలను పరిరక్షించాలని గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. స్థానిక లేదా రాజకీయ ఒత్తిళ్లకు లోనై విచక్షణారహితంగా నీటిని విడుదల చేయరాదని హెచ్చరిస్తూ, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఇంజినీర్-ఇన్-చీఫ్, నీటిపారుదల శాఖ ఇంజినీర్-ఇన్-చీఫ్ (జనరల్) ఓ.వి. రమేష్ బాబుతో సమన్వయం చేసుకుని భవిష్యత్తు తాగునీటి అవసరాలకు తప్పనిసరిగా ఎంత నీటిని నిల్వ ఉంచాలనే అంశాన్ని నిర్ణయించాలని ఆదేశించారు.

అదే వీడియో కాన్ఫరెన్స్‌లో పౌర సరఫరాల శాఖ పనితీరును సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో సంవత్సరాల అనంతరం అర్హులైన కొత్త లబ్ధిదారులను ప్రజాపంపిణీ వ్యవస్థలో చేర్చి రేషన్ కార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేసిందన్నారు. ఈ క్రమంలో సుమారు 61 లక్షల మంది కొత్త లబ్ధిదారులను చేర్చి దాదాపు 16 లక్షల కొత్త రేషన్ కార్డులు జారీ చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో సుమారు 1.06 కోట్ల రేషన్ కార్డుల ద్వారా 3.42 కోట్ల మంది లబ్ధిదారులకు ప్రజాపంపిణీ వ్యవస్థ సేవలు అందుతున్నాయని, ప్రతి నెల సుమారు 2.16 లక్షల మెట్రిక్ టన్నుల సన్నబియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. గతంలో పంపిణీ చేసిన దొడ్డు బియ్యం స్థానంలో ప్రతి అర్హుడికి నెలకు ఆరు కిలోల నాణ్యమైన సన్నబియ్యాన్ని ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఆగస్టు 15న సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి అధికారికంగా ప్రారంభిస్తారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. అదే రోజు రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన లబ్ధిదారులకు రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు.

# బీఆర్ఎస్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోంది

**హైదరాబాద్:** ఉమ్మడి పాలమూరు జిల్లా సాగునీటి ప్రాజెక్టులపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు మండిపడ్డారు. శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, అయినప్పటికీ ఆల్మట్టి, జూరాల నుంచి నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులకు ప్రణాళిక ప్రకారం నీటి పంపిణీ కొనసాగుతోందని మంత్రి తెలిపారు. సాగునీటి అధికారుల సూచనల మేరకు వచ్చిన ఇన్‌ఫ్లోకు అనుగుణంగా నీటి నిర్వహణ జరుగుతోందని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లాకు నీళ్లు ఇవ్వడం లేదంటూ బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారం పూర్తిగా అసత్యమని జూపల్లి స్పష్టం చేశారు. పాలమూరు బిడ్డ అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా అల్లుడు అయిన సాగునీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిని నిలిపివేశారన్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.

ప్రజలను తప్పుదోవ పట్టించి రాజకీయ పబ్బం గడుపుకోవడానికే బీఆర్ఎస్ హంగామా చేస్తోందని ఆరోపించారు. జూరాలకు నీళ్లు వదలాలంటూ ప్రాజెక్టుల వద్ద ముందుగానే డ్రామాలు చేస్తూ, అధికారులు నీటిని విడుదల చేసిన తర్వాత దానిని తమ క్రెడిట్‌గా ప్రచారం చేసుకోవడమే వారి లక్ష్యమని విమర్శించారు.

ఉమ్మడి పాలమూరు జిల్లాలోని కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, భీమా ప్రాజెక్టులకు కాంగ్రెస్ హయాంలోనే దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, కల్వకుర్తి ఎత్తిపోతల పనులు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు.



చెడిపోయిన పంపులు, మోటార్లు, కాల్వలు, డిస్ట్రిబ్యూటరీలను కూడా మరమ్మతు చేయకుండా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. భీమా ప్రాజెక్టు ద్వారా వేలాది ఎకరాలకు సాగునీరు అందించే అవకాశాన్ని బీఆర్ఎస్ కోల్పోయిందని, జూరాలకు 50 టీఎంసీల నీటి వినియోగానికి అవసరమైన రిజర్వాయర్లు కూడా నిర్మించలేదని అన్నారు. గట్టు, తుమ్మిళ్ల వంటి ప్రాజెక్టులను సైతం విస్మరించిందని ఆరోపించారు.

ఉమ్మడి పాలమూరు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అన్ని సాగునీటి ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేస్తుందని, పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని వంద శాతం పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం తెలంగాణకు కృష్ణా జలాల్లో ఉన్న హక్కులను సాధించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పోరాడుతుందని జూపల్లి పేర్కొన్నారు. రాష్ట్ర నీటి హక్కులను కాపాడుతూ తెలంగాణ ప్రయోజనాలను సాధిస్తామని స్పష్టం చేశారు.

ఎల్‌నినో ప్రభావం కొనసాగుతున్న నేపథ్యంలో రైతులు అధికారులు సూచించిన ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. పంట కొనుగోలు, బోనస్ అంశాలపై బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారం అసత్యమని, పాలమూరు జిల్లా రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. సాగు, తాగునీటి అవసరాల కోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని, ఉమ్మడి పాలమూరు జిల్లాకు సంబంధించిన ప్రాజెక్టుల పనులను వేగవంతం చేస్తున్నామని మంత్రి జూపల్లి వెల్లడించారు.

## అన్ని ప్రైవేటు స్కూల్స్ ఫీజుల వివరాలను డిస్‌ప్లే చేయాల్సిందే

-మొదటిపేజీ తరువాయి

నిర్ణయించారు అనే అంశాలకు సంబంధించి పాఠశాల గవర్నింగ్ బాడీ సభ్యుల సంతకాలతో కూడిన డాక్యుమెంట్లను కూడా పోర్టల్‌లో పొందుపరచాలని స్పష్టం చేసింది. ఫీజు వివరాలను డిస్‌ప్లే చేయని పాఠశాలలకు షోకాజ్ నోటీసులు జారీ చేసి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారులకు సూచించింది. దీంతో ప్రైవేట్ పాఠశాలల ఫీజుల విషయంలో తల్లిదండ్రులకు స్పష్టత, పారదర్శకత పెరగుతుందని అభిప్రాయపడింది.

**ప్రైవేటు స్కూళ్ల ఫీజుల దందా**

రాష్ట్రవ్యాప్తంగా సుమారు 12,000 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో చాలా స్కూళు ఏటా ఇష్టారాజ్యంగా ఫీజులను పెంచుతున్నాయని, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెరిగిన ఫీజులను కట్టలేక సామాన్యులు, మధ్యతరగతి వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఫీజులు పెంచాల్సి ఉన్నప్పటికీ కొన్ని ప్రైవేటు స్కూల్స్? మాత్రం భారీగా ఫీజులు పెంచుతూ తల్లిదండ్రులను కలవరానికి గురిచేస్తున్నాయి.

ఈ ఫీజులను నియంత్రించేందుకు ఓ చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం రెండేళ్ల క్రితమే నిర్ణయించింది. రెండేళ్లకు ఒకసారి 8 శాతం ఫీజు పెంపును ప్రతిపాదిస్తూ ఏడాదిన్నర క్రితమే డ్రాఫ్ట్? బిల్లును సిద్ధం చేశారు. ప్రజల నుంచి సూచనలు, అభిప్రాయాలను స్వీకరించేందుకు ఈ ముసాయిదాను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలని సీఎం రేవంత్ రెడ్డి గత ఫిబ్రవరిలో ఆదేశించారు. కానీ అది ఇంకా కార్యరూపం దాల్చలేదు.

**నియంత్రణ కరవు**

ప్రైవేట్ స్కూల్‌ల్లో ఫీజుల నియంత్రణ లేకపోవడంతో కొన్ని పాఠశాలల యాజమాన్యాలు అధికంగా నిర్ణయించారు. సాధారణంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన మేర ఫీజులు వసూలు చేయాలి. గతంలో ప్రాథమిక తరగతులకు రూ.9వేలు, ఉన్నత తరగతులకు రూ.13 వేలకు ప్రభుత్వం నిర్ణయించగా ఆయా యాజమాన్యాలు కోర్టులను ఆశ్రయించాయి. దీంతో సదరు ఉత్తర్వులను నిలిపివేశారు. అప్పటినుంచి పాఠశాల మేనేజ్?మెంట్లే ఫీజులు నిర్ణయించుకునే వెలుసుబాటు కల్పించింది. ఫీజుల క్రమబద్ధీకరణకు కమిటీ లేకపోవడంతోనే ఈ సమస్యకు కారణమైంది.

**2027-28 నాటికి ఫీజు నియంత్రణ చట్టం**

సీఎం ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్ అధికారులతో ఇటీవల ఫీజు నియంత్రణపై చర్చించి ప్రస్తుత ఫీజు వివరాలతో పాటు ఇతర సంబంధిత సమాచారాన్ని సేకరించాలని ఆదేశించినట్లు సమాచారం. అదేవిధంగా తరగతుల వారీగా ఫీజు వివరాలను కూడా ప్రదర్శించాలని ఆడిట్ నివేదికలను సమర్పించాలని పాఠశాల విద్యాశాఖ కీలక ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. మరోవైపు ముసాయిదా బిల్లుపై ప్రజల అభిప్రాయాలను సేకరించి మంత్రివర్గంలో చర్చించిన తర్వాత శాసనసభలో ప్రవేశపెట్టాలని తెలంగాణ ప్రభుత్వం యోచిస్తోంది. మొత్తంమీద 2027-28 అకాడమిక్? ఇయర్? నాటికి ఫీజు నియంత్రణ చట్టం అమల్లోకి వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

## కృత్రిమ మేధతో జీఎస్టీ లోపాలకు అడ్డుకట్ట

-మొదటిపేజీ తరువాయి

ఇరువురూ సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం జీఎస్టీ, ఎక్సైజ్ శాఖలకు సంబంధించి ఆదాయ పెంపునకు ఉన్న మార్గాలు, ఇరు శాఖల్లో చేపట్టాల్సిన సంస్కరణలు, ఏఐతో వ్యవస్థలను పటిష్టం చేసుకునే అంశాలపై అరవింద్ సుబ్రమణియన్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

**శాఖల మధ్య మరింత సమన్వయం అవసరం..**

ఈ సందర్భంగా అరవింద్ సుబ్రమణియన్ మాట్లాడుతూ ఏఐ టెక్నాలజీతో జీఎస్టీ వ్యవస్థలో లోపాలకు అడ్డుకట్ట వేసేందుకు, పన్ను లీకేజీలను అరికట్టేందుకు ప్రభుత్వ శాఖల మధ్య మరింత సమన్వయం అవసరమని సూచించారు. రాష్ట్ర ఖజానాకు రాబడి పెంచుతూనే సులభతర వాణిజ్యం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) మెరుగుపరిచేలా టెక్నాలజీని వినియోగించాలని వివరించారు. ప్రధానంగా భవన నిర్మాణ సామగ్రి విషయంలో లీకేజీలను అరికట్టే విధంగా మున్సిపల్, రెరా, పంచాయతీరాజ్, విద్యుత్, ఆర్థిక, వాణిజ్య పన్నుల శాఖల మధ్య ఏఐ సాయంతో సమన్వయం అవసరమన్నారు. భారీ భవనాలు, కాంట్రాక్టు పనులకు సంబంధించిన అనుమతుల దరఖాస్తు దశలోనే నిర్మాణ సామగ్రి అవసరాలను, అందుకు అనుగుణంగా పన్నుల అంచనాలను నమోదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ జీఎస్టీలో ఏఐ వినియోగం ద్వారా వ్యాపారాలకు ఎలాంటి ఆటంకాలు, ఇబ్బందులు కలగకుండా ఉండాలని సూచించారు. ఈ డేటాతోపాటు మీ--సేవ, ఆరోగ్యశ్రీ, సీఎం రిలీఫ్ ఫండ్ వివరాలను కూడా సమీకృతం చేయడం ద్వారా పరిపాలనకు ఉపయోగపడేలా చూడాలన్నారు. ఈ భేటీలో సీఎం సలహాదారు కె. రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, వాణిజ్య పన్నులు, ఎక్సైజ్ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, ఎక్సైజ్ కమిషనర్ సి.హెచ్. హరికిరణ్, ముఖ్య పౌరసంబంధాల అధికారి (సీపీఆర్‌వో) గుర్రం మల్సూర్ పాల్గొన్నారు.

**ఎక్సైజ్‌లో కీలక సంస్కరణల కోసం సూచన**

పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌లో భాగంగా ఎక్సైజ్ శాఖలో తీసుకురావాల్సిన కీలక సంస్కరణల గురించి అరవింద్ సుబ్రమణియన్ పలు సూచనలు చేశారు. ముఖ్యంగా బార్ అండ్ రెస్టారెంట్లలో విక్రయించే లిక్కర్‌పై వ్యాట్ విధించాలని (తద్వారా బార్లలో విక్రయించే లిక్కర్ ధరలు పెరుగుతాయి), బార్లు పెట్టుకోవడానికి ఆసక్తి ఉన్న వారు, సరఫరాదారులు, అన్ని రకాల బ్రాండ్‌లు తెలంగాణ మార్కెట్‌లోకి సులభంగా ప్రవేశించేలా నిబంధనల్లో మార్పులు తేవాలని సూచించారు. అలాగే లిక్కర్ ధరల నిర్ధారణ (పెంచడం లేదా తగ్గించడం) విధానం కూడా సులభతరంగా ఉండాలని.. ఎప్పటికప్పుడు లిక్కర్ సరఫరాదారులకు చెల్లింపులు జరపాలని సూచించారు. రాష్ట్ర బడ్జెట్‌తో పోలిస్తే దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణలో ఎక్కువగా ఎక్సైజ్ ఆదాయం ఉంటోందని.. అయితే క్రమంగా ఇతర రాష్ట్రాల్లో ఇది పెరుగుతోందని చెప్పారు. అదే సమయంలో జీఎస్‌డీపీ, సొంత పన్నుల ఆదాయంతో పోలిస్తే ఎక్సైజ్ ఆదాయం క్రమంగా తెలంగాణలో తగ్గుతోందని సీఎం రేవంత్, అధికారులకు అరవింద్ సుబ్రమణియన్ వివరించారు.

## సుస్థిర రవాణా వైపు అడుగులు

**యూఐటీపీ ఇండియా బస్ కాన్ఫరెన్స్‌లో ఆర్టీసీ ఎండీ**



**హైదరాబాద్ :** వేగంగా పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా పర్యావరణ అనుకూల, అధునాతన సాంకేతిక ఆధారిత బస్సు రవాణా వ్యవస్థను అందుబాటులోకి తీసుకొస్తున్నట్టు ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి తెలిపారు. ఢిల్లీలో రెండ్రోజులుగా నిర్వహించిన 'యూఐటీపీ ఇండియా బస్ కాన్ఫరెన్స్-2026'లో ఆయన కన్వీనర్ హోదాలో మాట్లాడారు. ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణ, చార్జింగ్ సదుపాయాలు, డిజిటల్ చెల్లింపులపై ఈ సదస్సు రోడ్ మ్యాప్‌ను ఆవిష్కరించిందని అన్నారు. టీజీఎస్ ఆర్టీసీని ప్రజలకు మరింత చేరువ చేయడంతోపాటు ఆర్థికంగా, నిర్వహణపరంగా బలోపేతం చేసేందుకు చేపడుతున్న విప్లవాత్మక నిర్ణయాలను సంస్థ ఎండీ తన ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

నవగీతం
తెలుగు దినపత్రిక
శనివారం
8 ఆగస్టు 2026

# సంపాదకీయం

## ఎక్కడ చూసినా జెన్‌జీ, జెన్ ఆల్ఫా గురించి మాటలే

ప్రపంచవ్యాప్తంగా ఇప్పుడు ఎక్కడ చూసినా జెన్‌జీ, జెన్ ఆల్ఫా గురించి మాటలే. 25 ఏళ్ల లోపు వయసున్న తరం దేశ భవిష్యత్తును నిర్ణయించేవారు అనే అవగాహన పెరిగింది. దీంతో ఆర్‌ఎస్ఎస్(రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్) కూడా జెన్‌జీ కోసం పాకులాడుతుందన్న వార్తలు వస్తున్నాయి. అందుకే యువత వైపు దృష్టి పెట్టిందని చర్చలు జరుగుతున్నాయి. ముంబైలోని నీతా ముకేష్ అంబానీ కల్చరల్ సెంటర్‌లో జరుగుతున్న ఒక యువ కార్యక్రమానికి ఆర్‌ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పాల్గొనడం ఈ చర్చను మరింత పెంచింది. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది ఐఐఎంయూఎన్ (ఇండియాస్ ఇంటర్నేషనల్ మూవ్‌మెంట్ టు యునైట్ నేషన్స్). రిషభ్ షా స్థాపించిన ఈ సంస్థ 15 ఏళ్లుగా యువతలో నాయకత్వం, భారతీయ దృక్పథం, ప్రపంచ సమస్యలపై చర్చలు ప్రోత్సహిస్తోంది. ప్రతీ సంవత్సరం యూత్ కార్యక్రమాలు నిర్వహించే ఈ సంస్థ ఈసారి 100కు పైగా ప్రధాన పట్టణాల నుంచి 15 నుంచి 19 ఏళ్ల వయసున్న వేలాది మంది విద్యార్థులను ఎంపిక చేసింది. నాలుగు రోజుల కార్యక్రమంలో వసతి సౌకర్యాలతో శిక్షణ, చర్చలు జరుగుతాయి. చివరి రోజు మోహన్ భగవత్ జెన్‌జీపై ప్రసంగించి, సంభాషణ జరపడం ప్రత్యేకం. భారత్ భవిష్యత్‌గా పిలిచే యువత నేడు అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. ముఖ్యంగా నిరుద్యోగం, విద్యారంగంలో విపరీతమైన ఖర్చులు, ప్రభుత్వ సంస్థలపై నమ్మకం తగ్గడం వంటి అంశాలు యువతను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో యువత సమస్యలను జాతీయ స్థాయిలో చర్చకు తీసుకురావడానికి కాక్రోచ్ జనతా పార్టీ ఒక భారీ కార్యాచరణ చేపట్టింది. క్యాబోల్తీ పబ్లిక్‌పేరుతో దేశవ్యాప్త ప్రచారాన్ని ప్రారంభిస్తున్నట్టు ఆ సంస్థ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ప్రకటించారు. ఛత్రపతి శంభాజీనగర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీజేపీ తన భవిష్యత్ ప్రణాళికలను, జాతీయ కార్యవర్గాన్ని వెల్లడించింది. కేవలం సోషల్ మీడియాకే పరిమితం కాకుండా, ప్రత్యక్షంగా క్షేత్ర స్థాయిలో యువతతో మమేకమవ్వడమే ఈ ప్రచార ముఖ్య ఉద్దేశమని సంస్థ స్పష్టం చేసింది. దేశ జనాభాలో 65 శాతం మంది 35 ఏళ్లలోపు వారే ఉన్నప్పటికీ, రాజకీయ పార్టీలు, పార్లమెంటు వారి సమస్యలను పట్టించుకోవడం లేదని అభిజీత్ దీప్కే ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా ఈ ప్రచారం నాలుగు అంశాంపై దృష్టి పెట్టింది. దేశంలో విద్యావంతులైన యువతకు ఉద్యోగాలు లభించకపోవడం అతి పెద్ద సమస్యగా మారింది. పాఠశాలలు, కళాశాలలు, కోచింగ్ సెంటర్‌లలో ఫీజులు ఆకాశాన్ని తాకుతున్నాయి. విద్య అనేది ప్రాథమిక హక్కు అయినప్పటికీ, అది నేడు ఒక వ్యాపారంగా మారి విద్యార్థులపై అప్పుల భారాన్ని మోపుతోందని సీజేపీ ఆరోపించింది. న్యాయవ్యవస్థలో సామాన్యులకు జరుగుతున్న జాప్యం, మీడియా సంస్థలు ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రజల గొంతుకను వినిపించకపోవడం వంటి అంశాలపై ప్రజల్లో నమ్మకం తగ్గుతోందని దీప్కే పేర్కొన్నారు. పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన, ఈ20 ఇంధన విధానం, దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందుల గురించి యువతకు అవగాహన కల్పించడం. వచ్చే నెల నుంచి క్యాబోల్తీ పబ్లిక్ ప్రచారం దేశవ్యాప్తంగా ప్రారంభంకానుంది. సీజేపీ బృందం దేశంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి యువతతో నేరుగా సంభాషిస్తుంది. వారి ఫిర్యాదులు, అంచనాలు, వారు ఎలాంటి రాజకీయాన్ని కోరుకుంటున్నారు అనే విషయాలను తెలుసుకోవడానికి ఈ పర్యటనలు దోహదపడతాయి. ఈ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడానికి ఒక భారీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కూడా ప్రారంభించారు. ప్రత్యేకమైన క్యూఆర్ కోడ్ ద్వారా ఎవరైనా ఉచితంగా సీజేపీలో సభ్యులుగా చేరవచ్చు. అయితే సభ్యత్వం పేరుతో ఎవరైనా డబ్బులు అడిగితే నమ్మవద్దని, ఇది పూర్తిగా ఉచితమని సీజేపీ స్పష్టం చేసింది. ఈ ఉద్యమాన్ని సమర్థవంతంగా నడిపించడానికి13 మంది సభ్యులతో కూడిన తొలి జాతీయ కార్యవర్గాన్ని సీజేపీ ప్రకటించింది. జాతీయ కన్వీనర్‌గా అభిజీత్ దీప్కే, కో- కన్వీనర్లుగా అశుతోష్ రాంకా, సౌరవ్ దాస్ ను నియమించారు. ఈ బృందం గతంలో జంతర్ మంతర్ వద్ద జరిగిన విద్యార్థుల నిరసనల్లో కీలక పాత్ర పోషించింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంలో ఈ నిరసనలే మలుపుగా మారాయని దీప్కే గుర్తు చేశారు. భవిష్యత్‌లో కూడా ప్రజల గొంతుకను వినిపిస్తూ పాలకులను నిలదీస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సీజేపీ తనను తాను ఒక రాజకీయ పార్టీగా పిలుచుకున్నప్పటికీ, అది ఎన్నికల బరిలోకి దిగే ఉద్దేశం లేదని స్పష్టం చేసింది. ఇది కేవలం ఒక పబ్లిక్ ప్రెజర్ గ్రూప్‌గా మాత్రమే కొనసాగనుంది. దేశానికి మరో రాజకీయ పార్టీ కంటే నిరంతరం ప్రజల తరఫున పోరాడే ఒక ప్రజా ఉద్యమం అవసరమని అభిజీత్ దీప్కే అభిప్రాయపడ్డారు. " మనం ఎవరికి వ్యతిరేకంగా పోరాడుతున్నామో, కాలక్రమేణా మనం కూడా అలాగే మారిపోకుండా ఉండటమే మన ముందు ఉన్న అతి పెద్ద సవాల్" అని దీప్కే తన సహచరులకు హితబోధ చేశారు. మరో వైపు జెన్-జీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచంలోనే అతిపెద్ద యువజన సదస్సులో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్ఎస్) అధ్యక్షుడు మోహన్ భగవత్ పాల్గొన్నారు. 'భారతీయ విధానంలో ప్రపంచాన్ని ఏకం చేయడంలో యువత పాత్ర' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. జెన్-జీ మనవాళ్లేనని, వారు నిరసనలు చేస్తుంటే స్పందించి పరిష్కరించాలని అన్నారు. ఆందోళనలు చేసినంత మాత్రాన వారు దేశద్రోహులు కాదని, మన భవితని భగవత్ ఉద్ఘాటించారు."ఒకవేళ జెన్- జీ ఆందోళన చేస్తే వారు ఖచ్చితంగా దేశ ద్రోహులు కాదు.. వాళ్లు మన వాళ్లే.. దేశానికి భవిత" అని ఆర్‌ఎస్ఎస్ చీఫ్ పేర్కొన్నారు. అయితే, యువత ఆందోళనలు చేయొద్దని తాను చెప్పడం లేదని, ప్రజాస్వామ్యంలో నిరసనలు వ్యక్తం చేయడానికి నిర్దిష్టమైన మార్గాలు ఉంటాయని ఆయన తెలిపారు. "ప్రస్తుత తరంతో పోల్చితే జెన్- జీ, జెన్- అల్ఫా అత్యంత నిజాయితీ ఉన్నవారిని భావిస్తున్నాను.. దేశభక్తి, సేవాభావాలకు సంబంధించిన పిలుపులకు వారు ఎంతో హృదయపూర్వకంగా స్పందిస్తారు" అని చెప్పారు. "నన్ను గుడ్డిగా నమ్మమంటే.. నేను జెన్ జీను నమ్ముతాను" అని వారికి తన మద్దతును ప్రకటిస్తూ భగవత్ అన్నారు.

# బీజేపీ బాస్ ఇలాకాలో జెన్-జీ దెబ్బ!



బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ తన బాస్ అని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ బహిరంగంగా ప్రకటించారు. ఆ బాస్ కంచుకోటగా చెప్పుకొనే బాంకీపూర్‌నియోజకవర్గంలో జరిగిన ఉపఎన్నికలో కమలం పార్టీ ఓడిపోయింది. జన్ సూరాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ ఘన విజయం సాధించారు. 'బీజేపీ కోటలో విజయం సాధించడం పట్ల మీ స్పందనేంటి?' అని ప్రశాంత్ కిశోర్‌ను ఓ జర్నలిస్ట్ అడిగితే, 'ఇది ప్రజాస్వామ్యం, ఎవరికీ కోటలు ఉండవు, కోట అనడంలోనే భూస్వామ్య మనస్తత్వం ఉన్నది' అని వ్యాఖ్యానించారు. దేశం మొత్తం తమ సామ్రాజ్యంగా, మోదీ తమ చక్రవర్తి అన్నట్టు బీజేపీ నేతలు, కార్యకర్తలు చెప్పుకొంటారు. మూడు దశాబ్దాలుగా బాంకీపూర్‌లో బీజేపీ వరుసగా విజయం సాధిస్తూనే ఉన్నది. కానీ ఇప్పుడు ఎదురైన ఓటమికి దేశవ్యాప్తంగా జరుగుతున్న జెన్-జీ ఉద్యమం ప్రభావం చూపినట్టు కనిపిస్తున్నది.

'ఇది బాంకీపూర్, మా కంచుకోట, ఇక్కడ బీజేపీ కుక్కను నిలబెట్టినా గెలుస్తుంది అని కమలం పార్టీ నేతలు, కార్యకర్తలు ధీమా వ్యక్తంచేస్తూ వచ్చారు. కానీ బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ రాజీనామాతో ఖాళీ అయిన స్థానంలో ఆ పార్టీ తరఫున నీరజ్ కుమార్ పోటీ చేశారు. జన్‌సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్‌కిశోర్ 19 వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. జెన్-జీ ఉద్యమం నేపథ్యంలో బిహార్ రాజధాని పాట్నా నగరంలోని నియోజకవర్గాల్లో ఒకటైన బాంకీపూర్‌లో జరిగిన ఉపఎన్నిక యావత్తు దేశం దృష్టిని ఆకర్షించింది. ఇంతకుముందు ఎన్నికల్లో ఏ సామాజిక వర్గానికి ఓట్లు ఎన్ని ఉన్నాయి? ఎవరెవరు ఏ పార్టీకి ఓటు వేస్తారు? అనే లెక్కలు ఉండేవి. ఆ లెక్కలను పటాపంచలు చేస్తూ బాంకీపూర్ ఓటర్లు తీర్పు చెప్పారు. అయోధ్య రామాలయ హుండీ చోరీ ఘటన నుంచి బీజేపీకి వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఇప్పుడు తాజాగా బాంకీపూర్‌లో ఓటమి ఆ జాబితాలో చేరింది.

లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి ఆధిక్యత లభించక పోయినా అత్యధిక స్థానాలు గెల్చుకుని మిత్రపక్షాల మద్దతుతో అధికారంలో కొనసాగుతున్నది. ఇప్పుడు ఇతర పార్టీల ఎంపీలను ఈడీ, సీబీఐ వంటి అనుబంధ సంస్థల సాయంతో వరుసబెట్టి చేర్చుకుంటున్నది. బీజేపీ స్పీడ్ చూస్తుంటే గెలిచిన సీట్ల కన్నా కలుపుకొంటున్న సీట్లే ఎక్కువ అయినా ఆశ్చర్యం లేదనిపిస్తున్నది. రాజకీయ పోకడలపై ప్రజల్లో నిరాశావాదం అలుముకున్నది. ఇటువంటి పరిస్థితుల్లో జెన్-జీలు చిరుదీపమై ప్రజాస్వామ్యవాదులకు దారి చూపిస్తున్నారు.

ఈ దేశం ఇంతే అనే నిరాశావాదంలో కొందరు పెద్దలు ఉంటే, ఈ దేశం ఏ ఒక్క పార్టీదో కాదు, ఇక్కడేమీ రాచరికం లేదు. ప్రజాస్వామ్యంలో అందరూ బాధ్యతాయుతంగా ఉండాల్సిందే అని జెన్-జీ యువత ఆశావాదాన్ని చాటిచెప్తున్నారు. కొంతమంది ఉద్యమకారులపై కేసులు పెట్టిస్తూ పాలకులు ఇబ్బందులకు గురిచేయవచ్చునేమో కానీ, ఆ ఉద్యమం కలిగించిన చైతన్యం ఎక్కడికీ పోదు. జెన్-జీ ఉద్యమం రాజకీయ పక్షాల మీదనే కాదు, మీడియా మీద కూడా ఉద్యమం ప్రభావం చూపింది. ఒక్క ఢిల్లీలోనే కాదు జాతీయ మీడియా ఏ రాష్ట్రంలో కవరేజీకి వెళ్లినా దలాల్, గోదీ మీడియా అంటూ యువత నినాదాలు చేస్తున్నారు.

ప్రభుత్వానికి వ్యతిరేక పవనాలు వీస్తున్న నేపథ్యంలో బాంకీపూర్ ఉపఎన్నిక ఫలితం బీజేపీ ఐటీ సెల్‌కు సైతం పెద్ద దెబ్బ కొట్టాయి. జెన్-జీ ఉద్యమం వరకు బీజేపీ ఐటీ సెల్ వాళ్లు ఎవరి మీదైనా, ఎలాంటి తప్పుడు ప్రచారమైనా చేసేవాళ్లు. వీరి ప్రచారాన్ని జెన్ జీ చాలా బలంగా ఎదుర్కొన్నది. బీజేపీ ఐటీ సెల్ తరహా ప్రచార రీల్ ఒకటి బాంకీపూర్‌లో బీజేపీ కొంప ముంచింది. ఫలితాల నిర్ణయంలో ఇది కూడా కీలక పాత్ర పోషించింది. ఐటీ సెల్ ఒక్క బీజేపీకి మాత్రమే కాదు, అందరికీ ఉన్నాయి అని ప్రశాంత్ కిశోర్ చూపించారు. మతం పేరుతో , కులం పేరుతో మూడు సార్లు అధికారంలోకి వచ్చి- ఈడీ, సీబీఐలతో అధికారాన్ని పటిష్ట పరుచుకున్న బీజేపీని జెన్-జీ ఆలోచనలో పడేసింది.

బాంకీపూర్ ఫలితంపై బీజేపీ సానుభూతిపరులు విచిత్రమైన ప్రచారం చేస్తున్నారు. వ్యూహాత్మకంగా అమిత్ షానే ఓడిపోయేటట్టు చేశారని ఓ వర్గం, మోదీ వ్యూహం అని మరో వర్గం చెప్పుకొంటున్నారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపిన విశ్వగురువు మోదీ అని ప్రచారం చేసిన బీజేపీ సానుభూతిపరులకు ఇలాంటి ప్రచారం పెద్ద కష్టమేమీ కాదు. బహుశా విశ్వగురువు యుద్ధాన్ని ఆపిన విషయం తెలియక రష్యా, ఉక్రెయిన్ ఇంకా యుద్ధం చేసుకుంటూనే ఉన్నాయి. జెన్-జీ ఉద్యమం కూడా బీజేపీ వ్యూహంలో భాగం అని కూడా ఓ వర్గం బలంగా ప్రచారం చేసింది. సానుభూతి పరుల్లో ఓ వర్గం దీనిని అంతే బలంగా నమ్ముతుంది. ఇంకా మతాలను, కులాలను నమ్ముకొని ఎప్పటిలానే గెలుస్తాం అనుకుంటే పొరపాటే. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన సంగతిపై దృష్టి పెట్టాలి.

ధర్మేంద్ర ప్రధాన్ స్థానంలో విద్యాశాఖ మంత్రిగా జోషీని నియమించారు. జోషీ అర్హతలు చూస్తే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోసం ఉద్యమించిన జెన్-జీపై ప్రతీకారంలా అనిపించింది. జోషీ చదివింది బీఏ. ఐటీ, ఏఐ రంగాల్లో ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న మార్పులపై అవగాహన, ఆసక్తి ఉన్నవారిని విద్యాశాఖ మంత్రిగా నియమిస్తే ప్రయోజనం ఉండేది. అలాంటి వాళ్లు బీజేపీలో లేనప్పుడు రాజకీయ రంగంలో లేనివారిని తీసుకుంటే తప్పేమిటి? రాజకీయాలతో సంబంధం లేని ఆర్థిక నిపుణుడు మన్మోహన్‌సింగ్‌ను కాంగ్రెస్ ఏకంగా ఆర్థిక మంత్రిని, ప్రధాన మంత్రిని చేసింది.

మన్మోహన్‌సింగ్ వల్ల దేశానికి మేలు జరిగింది. ఇప్పుడు టెక్నాలజీలో పరిణామాలను గమనిస్తే బీఏ మంత్రులతో ఏ మాత్రం ప్రయోజనం ఉండదు. పార్టీ విధేయతకన్నా దేశ ప్రయోజనాలు ముఖ్యం. మరోవైపు ఈడీ, సీబీఐ కేసులతో ప్రత్యర్థి పార్టీలను లొంగదీసుకున్నట్టే, కేసులు, అరెస్టులతో భయపెట్టడం ద్వారా యువతను లొంగదీసుకోవాలని బీజేపీ భావిస్తున్నదేమో. కానీ బాంకీపూర్ ఉపఎన్నిక ఫలితం చూస్తే, యువత ప్రభావం ఏ స్థాయిలో ఉంటుందో, ఎలాంటి కంచుకోటలైనా బద్దలు కావడం ఖాయమని తెలుస్తున్నది. మోదీ తన బాస్ అని చెప్పుకొన్న నబీన్ ఇలాకాలోనే జెన్-జీ ఎంతటి దెబ్బకొట్టిందో కనిపిస్తూనే ఉన్నది కదా!

# చందమామకు గాయం

అనుకున్నట్టే స్పేస్ ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్ నుంచి విడివడి అదుపుతప్పిన భాగం బుధవారం భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 12.05 నిమిషాలకు చంద మామను ఢీకొట్టింది. రాకెట్‌లోని అడుగుభాగం లోగడే సురక్షితంగా భూమ్మీదకు తిరి గొచ్చింది. అయిదంతస్తుల నిడివుండే రెండో భాగం మాత్రం దారితప్పింది. వాస్తవానికి ఇది కూడా పునర్వినియోగానికి వీలుగా రూపొందిందే. కానీ సరైన సమయంలో నియంత్రించకపోవటంవల్ల అది కాస్తా దారితప్పి చంద్రుడి కక్ష్యలోకి పోయింది. అంతరిక్షంలో మేం సైతం ఉన్నామని చెప్పుకోవటానికి అనేక దేశాలు పోటీపడి అంతరిక్ష నౌకలనూ, ఉపగ్రహాలనూ భూ కక్ష్యలో ప్రవేశపెడుతున్నాయి. అందువల్ల వాతావరణ పరిస్థితులు మొదలుకొని శాస్త్ర, సాంకేతిక, సైనిక రంగాల్లో ప్రగతి సాధించగలుగుతున్నాయి. కానీ ఈ ప్రయోగాల క్రమంలో అనుకోకుండా సంభవించగల ప్రమాదాలేమిటో చెప్పటానికి అదుపు తప్పిన ఫాల్కన్ 9 రాకెట్ విడి భాగమే తార్కాణం. నిరుడు జనవరిలో జరిపిన ఈ ప్రయోగం ఇది మినహా అన్నివిధాలా విజయవంతమైంది. అది గత 18 నెలలుగా భూమితోపాటు సూర్యచంద్రుల గురుత్వాకర్షణ శక్తికి లోనవుతూ, సౌరశక్తిని గ్రహిస్తూ సాగుతోంది. ఇది ఇలా క్రమేపీ వేగం పుంజుకుంటూ చంద్రుణ్ణి ఢీకొడుతుందని శాస్త్రవేత్తలు నిర్ధారణకొచ్చారు. ఎప్పుడు ఎక్కడ ఢీకొడుతుందో, ఏమేరకు దాని ప్రభావం ఉంటుందో కూడా అంచనా వేశారు. జరిగింది ప్రమాదమే అయినా... దాని గమనం గురించి శాస్త్రవేత్తలు వేసిన లెక్కలన్నీ కచ్చితత్వంతో ఉన్నాయని తేలింది. వేలాది సంవత్సరాలపాటు భూకక్ష్య విశాలంగా, శూన్యంగా ఉండిపోయింది. 1957లో అప్పటి సోవియెట్ నుంచి తొలిసారి నాలుగు రేడియో ఏంటెన్నాలున్న ఒక లోహపు బంతి పెనువేగంతో దూసుకెళ్లి భూకక్ష్యను చేరింది. అది అంతరిక్ష యుగానికి పడిన మొట్టమొదటి అడుగు. భూమ్మీద ఏం జరుగుతున్నదో తెలుసుకోవటానికి విప్పారిన తొలి అంతరిక్ష నేత్రం. మరో నాలుగైదేళ్లలో గుప్పెడు ఉపగ్రహాలు చకచకా అటువైపు కదిలి వెళ్లాయి. 70వ దశకం చివరికల్లా అవి 14,000కు చేరుకున్నాయి. 90ల చివరికి మరిన్ని ఉపగ్రహాలు పయనమయ్యాయి. అప్పటికల్లా వాటి సంఖ్య దాదాపు 20,000. ఇప్పుడిక ప్రైవేటు రంగం కూడా అంతరిక్షంవైపు చూడటం మొదలుపెట్టింది. ఇంకేం... వాటి సంఖ్య అమాంతం పెరిగిపోయింది. పైగా గతంలో ఒక స్కూల్ బస్ సైజుకు మించని ఉపగ్రహాలు పంపే సంప్రదాయం ఉండగా... స్పేస్ ఎక్స్ మెగా బహుళ ఉపగ్రహాలను ప్రవేశపెట్టే ఒరవడికి 2019లో శ్రీకారం చుట్టింది. తాజాగా 32,000 ఉపగ్రహాలు పెనువేగంతో సంచరిస్తున్నాయి. అదుపుతప్పి పడిపోయిన వాటిని మినహాయించగా తేలిన లెక్క ఇది. ఈ దశాబ్దం ముగిసేసరికి మొత్తం ఉపగ్రహాల సంఖ్య 60,000కు చేరుతుందని అంచనా. పాత ఉపగ్రహాల తాలూకు శకలాలు కావొచ్చు... విడివడిన రాకెట్‌ల తాలూకు తునకలు కావొచ్చు... ఉపగ్రహాల శకలాలు కావొచ్చు... పెను వేగంతో చక్కర్లు కొడుతున్నాయి. అవి దాదాపు 13 కోట్ల వరకూ ఉంటాయని అంచనా. ఇది మనుషులకూ ముప్పు తెస్తుందని కొందరు నిపుణులంటున్న మాట. మాజీ అంతరిక్ష యాత్రికుడు స్టీవ్ రాబిన్‌సన్ పలుమార్లు అంతరిక్ష యాత్రలు చేశాడు. ప్రతిసారీ తమ నౌకను ఏదో ఒక శకలం ఢీకొడుతూనే ఉండేదని ఆయన ఒక సందర్భంలో చెప్పాడు. గత నవంబర్‌లో చైనా అంతరిక్ష నౌకను ఆ దేశానికే చెందిన మరో ఉపగ్రహం తాలూకు శకలం ఢీకొట్టడంతో అది కాస్తా పనికిరాకుండా పోయింది. వ్యోమ గాముల్ని వెనక్కు తీసుకురావడానికి మరో నౌక పంపాల్సివచ్చింది. ఇలాంటి ప్రమాదాలపై 1972లోనే అంతర్జాతీయ ఒప్పందం కుదిరింది. పరిహారం ఎలా నిర్ణయించాలన్నది కూడా ఉంది. కానీ నిర్దిష్టంగా ఫలానా శకలంవల్లే ప్రమాదం జరిగిందని గుర్తించటం కష్టం. అందుకే లక్ష్యం పూర్తయ్యాక భూవాతావరణంలో పునఃప్రవేశించినప్పుడు వాటంతటవే ముగిసిపోయే 'డిజైన్ ఫర్ డిమైజ్' విధానంలో ఉపగ్రహాలు రూపొందుతున్నాయి. వీటితోపాటు నిర్దేశిత సముద్ర ప్రాంతాల్లో సురక్షితంగా కూల్చి వేసేలా ఆన్‌బోర్డ్ చోదనవ్యవస్థలూ వినియోగిస్తున్నారు. ఏదేమైనా ప్రపంచ దేశాలన్నీ అంతరిక్ష వ్యర్థాలపై దృష్టి పెట్టడం మంచిది. వాటి తొలగింపునకు లక్ష్యం నిర్దేశించుకుని పరిపూర్తి చేసుకోవటం ఉత్తమం.

# 482 కోట్ల ఖర్చులకు 38 వేల కోట్ల పెట్టుబడులు

## మోడీ టూర్ పై రాజ్యసభలో కేంద్రం

**న్యూఢిల్లీ :** భారత విదేశాంగ విధానం, ఆర్థిక దౌత్యంలో ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనలు ఎప్పుడూ చర్చనీయాంశంగానే ఉంటూ వచ్చాయి. తాజాగా ఈ పర్యటనల కోసం ప్రభుత్వం చేసిన ఖర్చు, అదే కాలంలో దేశంలోకి వచ్చిన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు మధ్య ఉన్న ఆసక్తికరమైన నిష్పత్తిని రాజ్యసభలో వెల్లడించిన లెక్కలు ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి. 2021 నుంచి 2025 మధ్య కాలంలో ప్రధాని పర్యటనల కోసం వెచ్చించిన ప్రతి రూపాయికి , దేశానికి సుమారు 66వేల రూపాయల ఎఫ్‌డీఐ లభించినట్టు ఈ లెక్కలు చెబుతున్నాయి. రాజ్యసభలో సమర్పించిన సమాచారం ప్రకారం, ఏప్రిల్ 2021 నుంచి డిసెంబర్ 2025 మధ్య కాలంలో ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనల కోసం ప్రభుత్వం మొత్తం 482.92 కోట్లు ఖర్చు చేసింది. ఇదే కాలంలో భారత్‌కు అందిన మొత్తం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 381.8 బిలియన్ డాలర్లు. భారత కరెన్సీలోకి మార్చి చూస్తే మొత్తం పెట్టుబడుల విలువ దాదాపు 31, 69లక్షల కోట్లు అవుతుంది. ఈ రెండు లెక్కలు చూస్తే ప్రధాని పర్యటనలపై పెట్టిన ప్రతి ఒక రూపాయి ఖర్చుకు దేశానికి 65, 620 రూపాయలు పెట్టుబడిగా వచ్చినట్టు స్పష్టమవుతోంది. కరోనా మహమ్మారి తర్వాత అంతర్జాతీయ దౌత్య సంబంధాలు మళ్లీ పుంజుకోవడంతో ప్రధాన పర్యటనల ఖర్చు కూడా క్రమంగా పెరుగుతూ వచ్చింది. 2021లో మూడు పర్యటనల ఖర్చు రూ. 36.12. 2022లో ఏడు పర్యటనలు చేశారు. దీని కోసం 55. 83 కోట్లు ఖర్చు చేశారు. 2023లో ఆరు దేశాల్లో పర్యటనకు అయిన ఖర్చు 93. 63 కోట్లు. 2024లో 109.51 కోట్లు ఖర్చు చేసి 11దేశాల్లో పర్యటించారు. 2025లో 187.83 కోట్లతో 11 పర్యటనలు చేశారు. 2026 జూన్ వరకు ఆరు పర్యటనలు చేశారు. దీని కోసం చేసిన ఖర్చు 187.33 కోట్లు. మొత్తంగా ఏప్రిల్ 2021 నుంచి డిసెంబర్2025 వరకు ప్రధాని మొత్తంగా 38 పర్యటనలు చేశారు. ప్రధాని పర్యటనలు కేవలం దేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాలకే పరిమితం కాలేదని, అవి ఆర్థిక భాగస్వామ్యాలను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఈ పర్యటనల సందర్భంగా కుదుర్చుకున్న ఎంవోయూలు వివిధ రంగాల్లో విదేశీ పెట్టుబడులకు మార్గం సుగమం చేస్తున్నాయని వెల్లడించింది. అయితే ఈ లెక్కలను విశ్లేషించేటప్పుడు ఒక విషయాన్ని గుర్తుంచుకోవాలి. ప్రధాని పర్యటనల ఖర్చుకు, వచ్చిన పెట్టుబడులకు మధ్య చూపిస్తున్న కేవలం ఒక పోలిక మాత్రమే. వచ్చిన పెట్టుబడులన్నీ నేరుగా ప్రధాని పర్యటన ద్వారా వచ్చినవని ప్రభుత్వం ఎక్కడా నేరుగా చెప్పలేదు. విదేశీ పెట్టుబడులు అనేది దేశ ఆర్థిక విధానాలు, మార్కెట్ పరిస్థితులు, ప్రపంచ ఆర్థిక గమనంపై కూడా ఆధారపడి ఉంటాయి.

# హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యం..

రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలి..
విస్తృతంగా ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయాలి..
ప్రతి నీటి బొట్టును ఒడిసిపెట్టాలి..
జలసిరి ని రైతులు వినియోగించుకోవాలి..
రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
సైదాపూర్ చిగురుమామిడి మండలాల్లో రూ.2 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు శ్రీకారం..





**కరీంనగర్, ఆగస్టు 7(నవగీతం):**దహుస్నాబాద్ నియోజకవర్గాన్ని వ్యవసాయం, గ్రామీణ మౌలిక వసతులు, మహిళా సాధికారత, పశుసంవర్ధక రంగాల్లో రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సైదాపూర్, చిగురుమామిడి మండలాల్లో శుక్రవారం రూ.2 కోట్లకు పైగా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తో పాటు ప్రజాప్రతినిధులు జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు. సైదాపూర్ మండలంలోని వెంకటేశ్వరపల్లిలో రూ.1.56 కోట్లతో వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిపాలన భవనం, ఓపెన్ కవర్ షెడ్, ఆర్చి, బోర్‌వెల్, లైటింగ్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం వెంకపల్లి, సైదాపూర్ మార్కెట్ యార్డులో రూ.30 లక్షలతో 100 మెట్రిక్ టన్నుల గోదాం, నూతన మార్కెట్ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వన మహోత్సవంలో భాగంగా మంత్రి మొక్కలు నాటారు. చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లిలో రూ.30 లక్షలతో వెటర్నరీ సబ్ సెంటర్, రూ.16 లక్షలతో వివో మహిళా సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే చిగురుమామిడి మండల కేంద్రంలో రూ.20 లక్షలతో ప్రాథమిక పశువైద్య కేంద్రానికి అదనపు గదులు, మరమ్మతు పనులకు శ్రీకారం చుట్టారు. ఆయచోట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, సైదాపూర్ మార్కెట్ యార్డు అభివృద్ధి ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉందని, రైతులకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించేందుకు ఆధునికీకరణ చేపడుతున్నామని చెప్పారు. ఐదు ఎకరాల స్థలం అందుబాటులో ఉంటే ఏ గ్రామంలోనైనా సబ్ మార్కెట్ యార్డు ఏర్పాటు చేసి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని ప్రకటించారు. రైతులు అధిక ఆదాయం ఇచ్చే పంటల వైపు మళ్లాలని సూచించిన మంత్రి, సమీపంలోనే ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఉన్నందున ఆయిల్ పామ్ సాగును పెద్ద ఎత్తున చేపట్టాలని పిలుపునిచ్చారు. చిగురుమామిడి, సైదాపూర్ మండలాల్లో ఆయిల్ పామ్ విస్తరణకు ప్రత్యేక అధికారిని నియమించనున్నట్లు తెలిపారు. అదే సమయంలో ఆరుతడి పంటలను కూడా విస్తృతంగా సాగు చేయాలని సూచించారు. వర్షపు నీటి సంరక్షణ కోసం ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు, వ్యవసాయ భూముల్లో ఇంజెక్షన్ బోర్లు ఏర్పాటు చేసుకోవాలని, జలసిరి కార్యక్రమాన్ని రైతులు పూర్తిగా వినియోగించుకోవాలని మంత్రి కోరారు. మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొంటూ, వడ్డీలేని రుణాలు, ఇందిరమ్మ క్యాంటీన్లు, సోలార్ యూనిట్లు, బస్సులు, పెట్రోల్ బంకులు వంటి అనేక ఉపాధి అవకాశాలను మహిళా సంఘాలకు అందిస్తున్నామని చెప్పారు. ప్రతి గ్రామంలో మహిళా సమాఖ్య భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో గ్రామాల మధ్య రహదారి అనుసంధానం, 29 వంతెనల నిర్మాణానికి రూ.33 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఇందుర్తి--ములకనూరు వంతెనలు త్వరలో పూర్తవుతాయని, కరీంనగర్ ఫోర్‌లైన్ రోడ్డు పనులు వేగవంతమవుతున్నాయని చెప్పారు.

# ప్రత్యామ్నాయ పంటల సాగుతోనే రైతులకు భరోసా..

వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వరి సాగును మరింత విస్తరించవద్దు
ఆగస్టు 15 నుంచి 1.05 కోట్ల కుటుంబాలకు తెలంగాణ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ
గత ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు... ప్రస్తుతం 16 లక్షలకు పైగా కొత్త కార్డుల మంజూరు
మండల ప్రజావాణిని ప్రతి వారం తప్పనిసరిగా నిర్వహించి సమస్యలను స్థానికంగానే పరిష్కరించాలి
వనమహోత్సవం, చేయూత పెన్షన్లు, యూనిఫాం కుట్టు పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలి
రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి





**కరీంనగర్, ఆగస్టు7,(నవగీతం)**దరాష్ట్రంలో రానున్న రోజుల్లో వర్షపాతం తక్కువగా ఉండే అవకాశాలు ఉన్నందున రైతులను నీటి అవసరం అధికంగా ఉండే వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మళ్లించాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, యువజన సేవల శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు , రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సీజనల్ పరిస్థితులు, వ్యవసాయం, మండల ప్రజావాణి, వనమహోత్సవం, రేషన్ కార్డుల పంపిణీ, చేయూత పెన్షన్లు, పాఠశాల యూనిఫాంల కుట్టు పనుల పురోగతిని సమీక్షించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచిజిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే శ్రీనివాస్ రెడ్డి డిఆర్ఓ స్వామి ఆర్డీవో షర్మిల ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అంచనాల ప్రకారం రానున్న నెలల్లో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు వరి వంటి అధిక నీటి అవసరమున్న పంటల సాగును విస్తరించకుండా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలను చూసి రైతులు వరి సాగును పెంచే అవకాశం ఉందని, అలాంటి పరిస్థితి భవిష్యత్తులో రైతులకు నష్టాన్ని కలిగించే అవకాశం ఉన్నందున ప్రతి రైతుకు స్పష్టమైన సందేశం చేరేలా వ్యవసాయ అధికారులు పనిచేయాలని ఆదేశించారు.

ప్రస్తుతం సాగునీటి విడుదలపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, మరో 15 రోజుల పాటు అన్ని ప్రధాన ప్రాజెక్టుల నీటి మట్టాలను సమీక్షించిన అనంతరం పరిస్థితులకు అనుగుణంగా సాగునీటి విడుదలపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కృష్ణా, గోదావరి నదీ పరివాహక ప్రాంతాల్లోకి వస్తున్న నీటి ప్రవాహాలను బట్టి అందుబాటులో ఉన్న ప్రతి జల వనరును నింపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అన్ని నీటిపారుదల ప్రాజెక్టుల నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.

రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో కొత్త రేషన్ కార్డుల జారీ జరగలేదని, ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం పేద కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని 16 లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసిందని చెప్పారు. రాష్ట్రంలోని 1.05 కోట్ల రేషన్ కార్డు లబ్ధిదారులందరికీ ఆగస్టు 15వ తేదీ నుంచి తెలంగాణ స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లాల్లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని పకడ్బందీగా నిర్వహించి అర్హులైన ప్రతి కుటుంబానికి సకాలంలో అందేలా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి జిల్లాలో పంటల వైవిధ్యీకరణ కార్యాచరణ ప్రణాళికను యథావిధిగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రత్యామ్నాయ పంటలకు అవసరమైన అన్ని రకాల విత్తనాలను రైతులకు ముందుగానే అందుబాటులో ఉంచాలని సూచించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 99,81,167 ఎకరాల్లో వివిధ పంటల సాగు జరిగిందని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మళ్లించేందుకు విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఆగస్టు 15 తర్వాత వర్షపాతం మరింత తగ్గే అవకాశమున్నందున ప్రతి జిల్లాలో సాగునీటి సలహా సమావేశాలు నిర్వహించి నీటి లభ్యత ఆధారంగా సాగు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో భవిష్యత్తులో విద్యుత్ సరఫరాపైనా ప్రభావం ఉండే అవకాశమున్నందున నీటి వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, వరి సాగును మరింత పెంచవద్దని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 35 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగిందని, అది మరింత పెరగకుండా ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని ఆదేశించారు. కంది, పెసర, మినుములు తదితర పప్పుధాన్యాల విత్తనాలను సమృద్ధిగా నిల్వ ఉంచామని, ఇప్పటికే రైతులకు పంపిణీ ప్రారంభించామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ నిపుణుల అంచనాల ప్రకారం వచ్చే నెల నుంచి ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశమున్నందున కంటింజెన్సీ ప్రణాళికలు, పంటల వైవిధ్యీకరణ కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. వరి సాగులో కనీసం 50 శాతం విస్తీర్ణాన్ని ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించే లక్ష్యంతో పనిచేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా కనీసం 15 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్, పప్పుధాన్యాలు, కూరగాయలు, కంది, అలసందలు, పొద్దుతిరుగుడు, చిరుధాన్యాలు తదితర పంటలను ప్రోత్సహించాలని తెలిపారు. ఇందుకు ప్రజాప్రతినిధుల సంపూర్ణ సహకారం అధికారులకు ఉంటుందని పేర్కొన్నారు. వనమహోత్సవం కింద నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేసి నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వీబీజీఆర్ఏఎంజీ కార్యక్రమంలో భాగంగా ఈ కాలంలో సాధ్యమైనంత ఎక్కువ సంఖ్యలో ఫాం పాండ్స్,ఇంకుడు గుంతలను నిర్మించాలని ఆదేశించారు. ఆగస్టు 15 నుంచి 1.05 కోట్ల స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని, కొత్త చేయూత పెన్షన్ల అర్హుల జాబితాను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సిద్ధం చేసి వచ్చే నెల నుంచి పెన్షన్లు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## చేనేత వస్త్రాలను ధరించి నేతన్నలను ప్రోత్సహిద్దాం

కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం
మేయర్ కోలగాని శ్రీనివాస్, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే





**కరీంనగర్,ఆగస్టు7,(నవగీతం)** మన సంప్రదాయానికి ప్రతీక అయిన చేనేత వస్త్రాలను ధరించి నేతన్నలను ప్రోత్సహిద్దామని కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జాతీయ చేనేత దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని వారికి సంక్షేమ పథకాలు అందించి అన్ని విధాలుగా అండగా నిలుస్తామని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులు చేనేత వస్త్రాలు ధరించేలా తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా పచ్చునూరు చేనేత క్లస్టర్ తయారు చేసిన చీరను ఆవిష్కరించారు. ఆడిటోరియం వద్ద టెస్కో కరీంనగర్ డివిజన్ ఆధ్వర్యంలో చేనేత వస్త్రాలతో కూడిన ప్రత్యేక స్టాల్ ను ఏర్పాటు చేశారు. అనంతరం చేనేత ప్రతిజ్ఞ చేశారు. అంతకుముందు గీతా భావన్ చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు చేనేత సహకార సంఘాల అధ్యక్షులు పాలకవర్గ సభ్యులు, కార్మికులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సమావేశంలో చేనేత జౌళి శాఖ ఏడీ రాఘవరావు, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు మెతుకు సత్యం, మాజీ మేయర్ రవీందర్ సింగ్, కార్పొరేటర్ వాసాల రమేష్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలను సందర్శించి రైతులకు తగు జాగ్రత్తలు తెలియజేసిన వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తలు



**రాయికల్, ఆగస్టు 7(నవగీతం)** పొలాస పరిశోధన స్థానం దత్తత గ్రామమైన ఆలూరు వివిధ పంట పొలాలను పొలాస పరిశోధన శాస్త్రవేత్తలు డా. కే. స్వాతి, డా. వై. స్వాతి సందర్శిడం జరిగింది. ఈ క్షేత్ర సందర్శణలో భాగంగా మొక్కజొన్న కత్తెర పురుగుకి, చిక్కుడులో కాయతొలుచు పురుగుల నివారణకు ఇమామేక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రా ల చొప్పున, పసుపులో మర్రి ఆకుతెగులకి ప్రొపికోనజోలు 1 మీ. లి చొప్పున, ఆయిల్ పాము తోటలలో గెలలు కుళ్లడం నివారణకు మంకోజెబ్ + కార్బెండాజెమ్ 2.5గ్రా ల చొప్పున లీటర్ నీటికి కలుపుకొని పిచికారీ చేయవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం పొలాస నుండి శాస్త్రవేత్తలు డా. కే.స్వాతి,డా.వై.స్వాతి,గ్రామ రైతులు రాజు, లక్ష్మినారాయణ, ఆదిరెడ్డి ,శేఖర్,మల్లారెడ్డి పాల్గొన్నారు.

## తల్లాడ మండలంలో అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి

పంచాయితీ రాజ్ డిప్యూటీ కమిషనర్ ఆకస్మిక తనిఖీ



**తల్లాడ,ఆగస్టు 7(నవగీతం):** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయితీ రాజ్ డిప్యూటీ కమిషనర్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఎంపీడీఓ శ్రీధర్ రాజు అధ్యక్షర్యంలో జరిగిన ఈ సమావేశంలో అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ?గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని, నిర్దేశిత గడువులోగా లక్ష్యాలను పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో త్వరితగతిన పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.?ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఏనుకూరు భాగ్యశ్రీ, ఏపీడీ చలపతి, కల్లూరు డీఎల్‌పీఓ విజయలక్ష్మి, అదనపు పీడీ శిరీష, తల్లాడ ఎంపీవో హరికృష్ణ, ఏనుకూరు జీవీఎస్ నారాయణ, ఎస్‌బీఎం డీపీఎం అనూప్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది మరియు తల్లాడ మండల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నల్లబ్యాడ్జిలతో నిరసన తెలిపిన ప్రభుత్వ ఉపాధ్యాయులు



**?తల్లాడ, ఆగస్టు 7(నవగీతం):** రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపు మేరకు తల్లాడ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు శుక్రవారం నల్లబ్యాడ్జిలు ధరించి విధులకు హాజరయ్యారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వారు శాంతియుతంగా ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు.?ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న పీఆర్సీని అమలు చేయాలని, అలాగే రావాల్సి ఉన్న ఆరు డీఏలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.?ఈ నిరసన కార్యక్రమంలో ఉపాధ్యాయులు గిరిజరాణి, లాల్ సయ్యద్, రామకృష్ణ స్వామి, రామారావు, తాళ్లూరి శ్రీనివాసరావు, గిరిజదేవి, రత్నకుమారి, ఇమ్మానియేల్ రాజు, గోపాల్, విద్యాధర, మురళీకృష్ణ, స్వరాజ్యలక్ష్మి, రాములు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు



**మల్లాపూర్,ఆగస్టు7,(నవగీతం)** మల్లాపూర్ మండల కేంద్రంలో శుక్రవారం తిప్పిరెడ్డి అంజిరెడ్డి తల్లి ధర్మవ్వ మృతిచెందగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించి అంతిమయాత్రలో పాల్గొన్నారు అనంతరం ఇదే గ్రామంలో ఇటీవలే గుండె శాస్త్ర చికిత్స చేయించుకున్న ఎల్లాల శ్రీనివాసరెడ్డి, నావనంది నడిపి నరసయ్య, ఎగ్యరపు వెంకటేశ్వర్లును పరామర్శించారు. ఈ కార్యక్రమాలలో జువ్వాడి కృష్ణారావు వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాట్ల సోమయ్య, డిసిసి ఉపాధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి స్థానిక ఉపసర్పంచ్ గడ్డం సోమారెడ్డి మాజీ ఎంపీటీసీ మరిపెల్లి మల్లయ్య ,ఆనంద్ గౌడ్, రాజేందర్ గౌడ్, సిరిపురం రవీందర్,ఓ.ఎన్.ఆర్,కదుర్క రాజేందర్ ,వరికుప్పల రాజాం, ఏ.వి.ఆర్ తదితరులు ఉన్నారు

నవగీతం
తెలుగు దినపత్రిక
శనివారం
8 ఆగస్టు 2026

# పేద చిన్నారుల గుండె చికిత్స కోసం మందకృష్ణ పోరాటం చారిత్రాత్మకం.

**ములుగు, ఆగస్టు8,(నవగీతం)** ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు రాజీవ్ ఆరోగ్య శ్రీ సాధన దినోత్సవాన్ని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు యాసం రమేష్ మాదిగ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా యాసం రమేష్ మాదిగ మాట్లాడుతూ, పేద కుటుంబాలకు చెందిన చిన్న పిల్లల గుండెజబ్బుల నివారణ చికిత్స కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చేసిన పోరాటం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సామాజిక ఆరోగ్య చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిందని అన్నారు. కేవలం కుల రిజర్వేషన్ల కోసమే కాకుండా మానవతా దృక్పథంతో ఆయన చేసిన ఈ ఉద్యమం ఎందరో పేద చిన్నారుల ప్రాణాలను కాపాడిందని కొనియాడారు. 2004లో ఖమ్మం జిల్లా మధిరకు చెందిన నసీమ అనే ముస్లిం కార్మికుడి కుమార్తె తీవ్ర గుండె జబ్బుతో బాధపడిందని గుర్తు చేశారు. ఆమె ఆపరేషన్‌కు 1,40,000 రూపాయలు అవసరం కాగా, అప్పటి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి కేవలం 25 వేలు మాత్రమే మంజూరు చేసిందని తెలిపారు. మిగిలిన నిధుల కోసం మందకృష్ణ మాదిగ అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిని ఆశ్రయించగా, ప్రభుత్వంపై భారం పడుతుందని సీఎం నిరాకరించారని చెప్పారు. దీంతో "పేద పిల్లల ప్రాణాల కంటే ప్రభుత్వానికి ఏది ఎక్కువ కాదు" అంటూ మందకృష్ణ మాదిగ పోరాటానికి సిద్ధమయ్యారని పేర్కొన్నారు. 2004 ఆగస్టులో హైదరాబాదులో భారీ ర్యాలీ, సచివాలయం ముట్టడి ప్రయత్నం, అరెస్టులు జరిగాయని, ఆందోళన సమయంలో సరైన వైద్యం అందక కొందరు పిల్లలు మరణించడం తీవ్ర




సంచలనం సృష్టించిందని వివరించారు. మందకృష్ణ మాదిగ చేసిన నిరంతర ఒత్తిడి, ఆందోళన ఫలితంగా అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దిగివచ్చి కీలక నిర్ణయాలు తీసుకుందని తెలిపారు.

2004 ఆగస్టులోనే రాష్ట్రవ్యాప్తంగా 24 ఉచిత గుండెజబ్బుల నిర్ధారణ క్యాంపులను ఏర్పాటు చేయగా, 5500 మందికి పైగా చిన్నారులకు గుండె జబ్బులు ఉన్నట్లు గుర్తించారు. కార్పొరేట్ ఆసుపత్రుల సహకారంతో వేలాది మంది పేద పిల్లలకు ఉచితంగా గుండె ఆపరేషన్లు చేసేలా ప్రభుత్వాన్ని ఒప్పించారు. ఆ పోరాట ఫలితమే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకానికి పునాది అని, మందకృష్ణ మాదిగ చేసిన ఈ సుదీర్ఘ పోరాటమే తదనంతర కాలంలో వై.ఎస్.ఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన విప్లవాత్మక "రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉచిత వైద్య సేవల పథకం"కు ప్రధాన కారణమని అన్నారు. ఇదే స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం తర్వాత "ఆయుష్మాన్ భారత్" పథకాన్ని తీసుకువచ్చిందని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా నేటికీ ఆరోగ్యశ్రీ సేవలు పొందుతున్నామంటే కారణం మందకృష్ణ మాదిగ పోరాటమేనని మరొకసారి గుర్తు చేసుకున్నారు. ఈయొక్క కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుగ్గిల నరేంద్ర మాదిగ, యాసం మహేష్ మాదిగ, మల్లికార్జున్ మాదిగ, సంపత్ మాదిగ,సంతోష్ మాదిగ,వావిలాల ప్రసాద్ మాదిగ, చిన్నం సత్యం మాదిగ, సమ్మయ్య మాదిగ, సంజీవ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# కరెన్సీ నోట్లపై భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించాలి

**రాజ్యాంగ విలువలకు ప్రతీకగా అంబేద్కర్ చిత్రాన్ని కరెన్సీపై ముద్రించాలని కేంద్రానికి విజ్ఞప్తి**

**ఈ అంశాన్ని సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్గం దృష్టికి తీసుకెళ్తా: సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**న్యూఢిల్లీ, ఆగస్టు 7,(నవగీతం)** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రాన్ని భారతీయ కరెన్సీ నోట్లపై ముద్రించాలని కేంద్ర ప్రభుత్వం, భారతీయ రిజర్వ్ బ్యాంకు సానుకూల నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరారు. ఈ అంశాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్గం దృష్టికి తీసుకెళ్లి, రాష్ట్ర ప్రభుత్వం తరఫున కేంద్ర ప్రభుత్వానికి అధికారికంగా విజ్ఞప్తి చేసేలా కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. అనంతరం జంతర్‌మంతర్‌లో కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధర్నాకు సంఘీభావం ప్రకటించారు. మంత్రి మాట్లాడుతూ, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని, ఆయన చూపిన సమానత్వం, సామాజిక న్యాయం, రాజ్యాంగబద్ధ



పరిపాలన స్ఫూర్తి భారతదేశ ప్రజాస్వామ్యానికి శాశ్వత దిక్సూచి అని అన్నారు. డాక్టర్ అంబేద్కర్ కేవలం రాజ్యాంగ శిల్పి మాత్రమే కాదని, ప్రపంచ ప్రఖ్యాత ఆర్థికవేత్త కూడా అని పేర్కొన్నారు. ఆయన రచించిన భారత ద్రవ్య విధాన చరిత్రలో అత్యంత ప్రభావవంతమైన పరిశోధనల్లో ఒకటిగా నిలిచిందని, భారతీయ రిజర్వ్ బ్యాంకు ఏర్పాటుకు ముందు జరిగిన ద్రవ్య విధాన చర్చల్లో ఆయన ఆర్థిక ఆలోచనలు, సూచనలు విశేష ప్రభావం చూపాయని వివరించారు. "డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వల్లనే నాతోటి ఒక దళితుడు మంత్రి అయ్యే అవకాశం లభించింది. రాజ్యాంగం కల్పించిన సమాన అవకాశాలే నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చాయి. బడుగు, బలహీన వర్గాల సాధికారత కోసం తన జీవితాన్నంతా అంకితం చేసిన మహనీయుడు అంబేద్కర్. ఆయన లేకపోతే వెనుకబడిన వర్గాల నేటి సామాజిక, విద్యా, రాజకీయ స్థితిని ఊహించడం కూడా కష్టమే" అని మంత్రి అన్నారు.

దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రతీకగా నిలిచే కరెన్సీ నోట్లపై డాక్టర్ అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించడం ద్వారా రాజ్యాంగ విలువలు, సామాజిక న్యాయం, సమానత్వం పట్ల భారతదేశ నిబద్ధత ప్రపంచానికి మరింత బలంగా చాటిచెప్పినట్లవుతుందని పేర్కొన్నారు. మహాత్మా గాంధీజీకి దేశం ఇచ్చిన గౌరవం మాదిరిగానే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌కూ తగిన జాతీయ గౌరవం దక్కాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఈ సందర్భంగా కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జరిపోతుల పరుశురాం నాయకత్వంలో పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఇప్పటివరకు 26 సార్లకు పైగా జంతర్‌మంతర్‌లో శాంతియుత ధర్నాలు నిర్వహిస్తూ కరెన్సీ నోట్లపై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించాలని నిరంతరం డిమాండ్ చేస్తున్నారని మంత్రి తెలిపారు. ఒకే లక్ష్యంతో రాజ్యాంగబద్ధంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాన్ని కొనసాగిస్తున్న సమితి కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన "కోలాటంతో ఢిల్లీపై కొట్లాట" కార్యక్రమం విశేష ఆకర్షణగా నిలిచింది. దాదాపు 50 మంది మహిళలు సంప్రదాయ కోలాటం ప్రదర్శించగా, డప్పు కళాకారులు జానపద గీతాల ద్వారా కరెన్సీ నోట్లపై అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించాలని డిమాండ్ చేశారు. ఈ వినూత్న సాంస్కృతిక ప్రదర్శన ప్రజలు, మీడియా ప్రతినిధులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాశీం, జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జరిపోతుల పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

# పాలడుగు రెవిన్యూ గ్రామానికి రీ-సర్వే వరం

**భూముల రికార్డులకు శాశ్వత భరోసా..**

**నాలుగు విడుతల్లో రీ-సర్వే**

**ప్రజలంతా పూర్తి సహకారం అందించాలి: వైరా ఎమ్మార్వో సురేష్ బాబు**

**వైరా, ఆగస్టు 7 (నవగీతం):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూముల రీ-సర్వే కార్యక్రమానికి వైరా మండలం పాలడుగు రెవిన్యూ గ్రామం ఎంపిక కావడం గ్రామ ప్రజలకు అరుదైన అవకాశమని వైరా ఎమ్మార్వో సురేష్ బాబు పేర్కొన్నారు. రీ-సర్వే ద్వారా భూముల హద్దులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఖరారవడంతో పాటు, భూ రికార్డుల్లో కచ్చితత్వం పెరిగి భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించే అవకాశం ఉందన్నారు. రీ-సర్వే ప్రక్రియను నాలుగు విడుతలుగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి దశలో భూ యజమానులు అధికారులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. సర్వే బృందాలు గ్రామానికి వచ్చిన సమయంలో సంబంధిత భూముల వద్ద యజమానులు తప్పనిసరిగా హాజరై, పాత పట్టాలు, రిజిస్ట్రేషన్ పత్రాలు, పహాణీలు, ఇతర భూ రికార్డులను అందుబాటులో ఉంచాలని సూచించారు. రీ-సర్వేతో భూముల వివరాలు ఖచ్చితంగా నమోదు కావడంతో భవిష్యత్తులో యాజమాన్యానికి సంబంధించిన వివాదాలు, హద్దుల సమస్యలు గణనీయంగా




తగ్గే అవకాశముందని ఎమ్మార్వో వివరించారు. సర్వే సందర్భంగా ఏవైనా సందేహాలు లేదా అభ్యంతరాలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. పాలడుగు గ్రామం రీ-సర్వేకు ఎంపిక కావడం గ్రామానికి ప్రత్యేక గుర్తింపని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సురేష్ బాబు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని ప్రజలందరి సహకారంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాలడుగు గ్రామ సర్పంచ్ గద్దల నరసింహారావు, గ్రామ కార్యదర్శి వేము కిరణ్ కుమార్,జిపిఓ ఉపేందర్, సర్వేయర్ లక్ష్మి కుమారి, ఆర్ఐ శ్రీనివాసచారి, నాయకులు పొట్టపల్లి శ్రీనివాసరావు,శీలం చైతన్య రెడ్డితో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తల్లి పాలే శిశువుకు సంపూర్ణ ఆరోగ్య రక్షణ.



**ములుగు,ఆగస్టు 08(నవగీతం)** ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పేరూరు గ్రామపంచాయతీ పరిధిలోని పేరూరు 2 అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రతి తల్లి తన బిడ్డకు తల్లిపాలను అందించాలని వైద్య సిబ్బంది సూచించారు. శిశువు జన్మించిన ఒక గంటలోపే తల్లిపాలను శిశువుకి ఇవ్వడం ఎంతో ప్రాముఖ్యమని, మొదటి ఆరు నెలల పాటు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని వైద్యులు తెలిపారు. తల్లిపాలలో శిశువు ఎదుగుదలకు అవసరమైన అన్ని పోషకాలు, వ్యాధి నిరోధక శక్తిని పెంచే రక్షణ పదార్థాలు సహజంగా ఉంటాయని వివరించారు.

తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాలు ఇలా వివరించారు. శిశువుకు అవసరమైన సంపూర్ణ పోషకాహారం లభిస్తుందనీ, శిశువులో రోగనిరోధక శక్తి పెరుగుతుందనీ

శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు వంటి అనేక వ్యాధుల నుంచి రక్షణ,శిశువు మెదడు మరియు శారీరక ఎదుగుదలకు తోడ్పడుతుందని,తల్లికి ప్రసవానంతరం త్వరగా కోలుకోవడంలో సహాయపడుతుందని అంతేకాకుండా తల్లి--బిడ్డల మధ్య అనుబంధం మరింత బలపడుతుందనీ వివరించారు. తల్లులు, కుటుంబ సభ్యులు తల్లిపాలపై ఉన్న అపోహలను తొలగించుకుని, శిశువుకు తల్లిపాలను అందించడంలో తల్లికి సహకరించాలని ఆరోగ్య సిబ్బంది సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ వేణుగోపాలకృష్ణ, హెచ్ ఏ శకుంతల, హెచ్ ఏ శ్రీను ఏ డబ్ల్యూ టి శివరాజ్యం, చిలకమ్మా, రమాదేవి, కళావతి, సుప్రియ మరియు ఆశా కార్యకర్తలు గర్భవతులు బాలింతలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సరస్వతి శిశు మందిర్ లో ఘనంగా బోనాల సంబరాలు



**మెట్ పల్లి,ఆగస్టు7,(నవగీతం)** తెలంగాణలోని బోనాల సంస్కృతి సంప్రదాయాలు విద్యార్థులకు తెలియజేయాలని ఉద్దేశ్యంతో మెటుపల్లి పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో బోనాల సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు అమ్మవారు మరియు పోతారాజుల వేశాదారణతో పాఠశాల నుండి త్రి శక్తి అమ్మవారి ఆలయానికి శోభాయాత్రగా వెళ్లి మొక్కులు చెల్లించి సంబరాలు జరుపుకున్నారు. విద్యార్థులు చేసిన బోనాల నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్, ప్రిన్సిపల్ పూజ మాట్లాడుతూ తెలంగాణలో బోనాల పండుగకు ఎంతో ప్రాధాన్యత ఉందని, దానిని భావితరాలకు తెలియజేయడానికి పాఠశాలలో బోనాల పండుగ చేసుకోవడం జరుగుతుందన్నారు. పిల్లలకు ఇప్పటి నుంచే మన పండుగల విశిష్టత గురించి తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. వర్షాకాలంలో వచ్చే అంటు వ్యాధులు తొలగిపోవాలని గ్రామ దేవతలకు బోనం సమర్పించడం అనేక సంవత్సరాలుగా వస్తున్న సంప్రదాయమని అన్నారు. రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలనే సంకల్పంతో బోనాల పండుగ ముఖ్య ఉద్దేశ్యం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ అధ్యక్షుడు లక్ష్మణ్, ఆర్ ఎస్ ఎస్ జిల్లా కుటుంబ ప్రబోధన్ ప్రముక్ గంగాధర్, సరస్వతి శిశు మందిర్ జగిత్యాల జిల్లా సభ్యులు గౌతమ్, ప్రధానాచార్యులు పూజ, సహచర ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుళ్లకు ఏఎస్ఐలుగా పదోన్నతి



**కోరుట్ల, ఆగస్టు7,(నవగీతం):** జగిత్యాల జిల్లా కోరుట్ల ఇంటలిజెన్స్ విభాగానికి చెందిన హెడ్ కానిస్టేబుళ్లు వావిలాల గంగాధర్, అబ్దుల్ రషీద్‌లు ఏఎస్ఐలుగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా శుక్రవారం కరీంనగర్ ఆర్ఐఓ మోహన్ వారిని పదోన్నతి స్టార్ లను అలంకరించి శాలువాలతో సత్కరించి అభినందించారు. అలాగే జగిత్యాల జిల్లా జోనల్ ఇన్‌స్పెక్టర్ బాణాల రాజేందర్, ఇంటలిజెన్స్ విభాగం రిటైర్డ్ ఎస్సై వెంకన్నలు పదోన్నతి పొందిన గంగాధర్, అబ్దుల్ రషీద్‌లను అభినందించారు. ఈ సందర్భంగా వారు నూతన బాధ్యతల్లో మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## లోకేష్ పొగడ్తల వెనుక కథ ఏంటీ

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రస్తుతం అత్యంత ఆసక్తికరమైన అంశం.. మంత్రి, టీడీపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై కురిపిస్తున్న ప్రశంసల వర్షం. మైక్ దొరికినా, డిజిటల్ వేదికలైనా సరే.. అక్కడ స్పేస్ లేకపోయినా సరే.. స్పేస్ సృష్టించుకుని మరీ పవన్‌పై లోకేష్ ప్రశంసలు కురిపిస్తున్నారు. అయితే, ఈ పరిణామంపై తెలుగుదేశం పార్టీకి చెందిన కొంతమంది సోషల్ మీడియా కార్యకర్తల్లో అంతర్గతంగా తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. సొంత పార్టీ కార్యకర్తలు తమ ఉనికి కోసం పోరాడుతుంటే, నేత మాత్రం మిత్రపక్ష నాయకుడికి ఈ స్థాయిలో ప్రాధాన్యం ఇవ్వడం ఏమిటనే చర్చ నడుస్తోందిఈ అసంతృప్తి వెనుక ప్రధానంగా సోషల్ మీడియా పంచాయతీలు అతిపెద్ద కారణంగా కనిపిస్తున్నాయి.

నవగీతం
తెలుగు దినపత్రిక
శనివారం
8 ఆగస్టు 2026

# జనగణన-2027 కోసం సమాచార సేకరణలో నాణ్యత, ఖచ్చితత్వం ఉండాలి.

## జిల్లా కలెక్టర్ బోర్ఢే హేమంత్ సహదేవరావు.



**ములుగు, ఆగష్టు8,(నవగీతం)** జనగణన-2027 కార్యక్రమంలో భాగంగా జిల్లా జనగణన హ్యాండ్ బుక్ తయారీకి అవసరమైన గ్రామ డైరెక్టరీ, పట్టణ డైరెక్టరీ వివరాల సేకరణను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర జనగణన సంచాలకులు భారతి హోళికేరి ఆదేశించారు.హైదరాబాద్ నుండి ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు.వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ బోర్ఢే హేమంత్ సహదేవరావు హాజరయ్యారు.అనంతరం జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జనగణన హ్యాండ్‌బుక్ భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల రూపకల్పన, మౌలిక వసతుల అభివృద్ధి, విధాన నిర్ణయాలు, పరిశోధనలకు ప్రామాణిక సమాచార గ్రంథంగా ఉపయోగపడుతుందని తెలిపారు.గ్రామీణ, పట్టణ ప్రాంతాల సామాజిక, ఆర్థిక, మౌలిక వసతులపై సమగ్ర సమాచారాన్ని అందుబాటులోకి తీసుకువచ్చి, భవిష్యత్ ప్రణాళికాబద్ధ అభివృద్ధికి ఇది బలమైన పునాది అవుతుందని పేర్కొన్నారు.

ఈ ప్రక్రియలో భాగస్వాములైన అన్ని చార్జ్ అధికారులు, ఫీల్డ్ ఫంక్షనరీలు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి, సమాచార సేకరణ, వెబ్ పోర్టల్ లో నమోదు ప్రక్రియను నిర్దేశిత గడువులోగా విజయవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. గ్రామాలు, పట్టణాలకు సంబంధించిన విద్య, ఆరోగ్యం, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, రవాణా, బ్యాంకింగ్, పోస్టల్ సేవలు, వ్యవసాయం, మార్కెటింగ్, సామాజిక, ఆర్థిక మౌలిక వసతులు, ప్రభుత్వ సేవలు తదితర అంశాలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సేకరించి జిల్లా జనగణన హ్యాండ్ బుక్ వెబ్ పోర్టల్ లో నమోదు చేయాలని సూచించారు.క్షేత్ర సిబ్బందికి తగిన శిక్షణ అందించాలని కూడా ఆదేశించారు.ఈ కార్యక్రమంలో భాగంగా అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ సాంస్కృతిక వారసత్వానికి చిహ్నం "చేనేత" కళ..



**రాయికల్ ,ఆగస్టు 07 (నవగీతం)** భారతదేశ సాంస్కృతిక వారసత్వానికి చిహ్నంగా నిలిచింది చేనేత కళ అని మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ అన్నారు.శుక్రవారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా రాయికల్ పట్టణంలోని పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చెమట చుక్కల్ని చీరలుగా మలచి.. మనిషికి నాగరికతను అద్దింది నేత కార్మికులని పేర్కొన్నారు.దేశ వ్యాప్తంగా ప్రతి ఏడాది ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు.ప్రాచీన కాలం నుంచే మన దేశంలో మగ్గాల ద్వారా చేనేత ఉత్పత్తి జరిగిందని మొదట్లో ఈ విధానంతో వస్త్ర ఉత్పత్తికి చాలా సమయం పట్టేదన్నారు. ఇంగ్లాండ్ కు చెందిన జాన్ కే 1733 లో ఫ్లై షటిల్ ను కనిపెట్టాక మగ్గం ద్వారా వస్త్రాల ఉత్పత్తి సామర్థ్యం బాగా పెరిగింది అన్నారు.1801 లో జోసెఫ్ ఎం జాకార్డ్ పెద్ద డిజైన్లు రూపొందించే పరికరాన్ని తయారు చేయగా ప్రస్తుతం చేనేత రంగంలో ఉపయోగిస్తున్నారని ఆ పరికరాన్ని జాకార్డ్ గా పిలువ పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు భోగ రాజేశం, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు,ఉపాధ్యక్షులుగా దాసరి గంగాధర్, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్, కోశాధికారి ఆడెపు నర్సయ్య,పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు సామల్ల సతీష్,ఉపాధ్యక్షులు సింగని సతీష్,ప్రధాన కార్యదర్శి ఆడెపు రాజీవ్,కోశాధికారి బొమ్మ కంటి నవీన్,సంయుక్త కార్యదర్శి గంట్యాల ప్రవీణ్,మాజీ అధ్యక్షులు తాటిపాముల విశ్వనాథం,మున్సిపల్ కౌన్సిలర్లు,సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 16న ములుగు జిల్లాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు.






**ములుగు,ఆగష్టు 7.(నవగీతం)** ఈ నెల 16వ తేదీన ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ములుగు జిల్లాకు విచ్చేయనున్నారు.ఈ నేపథ్యంలో జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి. ముఖ్యమంత్రి రానున్న సందర్భంగా మంత్రి దనసరి సీతక్క ములుగు కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ బోర్ఢే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా గార్లతో కలిసి అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి హైదరాబాదు నుండి నేరుగా మేడారం చేరుకొని వన దేవతలను దర్శించుకుంటారని తెలిపారు. అనంతరం ములుగు చేరుకొని పైలాన్ ప్రారంభించడమే కాకుండా, ములుగు మండలం ఇంచర్ల గ్రామ శివారులో 7 కోట్ల రూపాయలతో నిర్మించిన ఇందిరమ్మ మహిళా శక్తి భవనాన్ని, నూతన కలెక్టరేట్ సముదాయ భవనాన్ని ప్రారంభిస్తారని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న పంచాయతీ రాజ్ హామ్ రోడ్ల పనులకు కూడా ఇక్కడి నుండే శ్రీకారం చుట్టనున్నట్లు చెప్పారు.జిల్లాలో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్న అభివృద్ధి పనుల వివరాల జాబితాను అన్ని శాఖల అధికారులు ఈ నెల 10వ తేదీ వరకు సిద్ధం చేయాలనీ అధికారులను ఆదేశించారు.ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన పూర్తి షెడ్యూల్ ఈ నెల 12న వెల్లడించడం జరుగుతుందనీ తెలిపారు. సీఎం పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలనీ,మేడారం పరిసర ప్రాంతాల్లో రహదారులు ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్న వారికి జరిమానా విధించాలనీ, అలాంటి వ్యాపారాలు ఏర్పాటు కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలనీ తెలియజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ రఘు, రాష్ట్ర పంచాయతీరాజ్ డైరెక్టర్ భగవాన్ రెడ్డి, ఆర్డీవో కృష్ణవేణి, డీఆర్డీవో రవికుమార్, ఎస్.డి.సి ప్రతాప్, డిప్యూటీ ట్రెజరీ కలెక్టర్ కుషల్ వంశీ, అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ప్రయోజనాలే లక్ష్యంగా ధోవల్

**న్యూఢిల్లీ :** అజిత్ ధోవల్.. జాతీయ భద్రతా సలహాదారు. భారత గూఢచార వ్యవస్థ ఇన్‌చార్జి. దేశ రక్షణే ధ్యేయంగా తన సర్వస్వం త్యాగం చేస్తున్నారు. ఎలాంటి ఆర్భాటాలు, ప్రచారం లేకుండా తన పని తాను చేసుకుపోతుంటారు. తాజాగా అజిత్ ధోవల్ గురించి కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు ఆయన పాత్రను మరోసారి స్పష్టం చేస్తున్నాయి. ఇవి కేవలం ప్రశంసలు కాకుండా, నిర్ణయాలు తీసుకునే స్థాయిలో ధోవల్‌పై ఉన్న విశ్వాసాన్ని, ఆయన పని తీరును ప్రతిబింబిస్తున్నాయి.అమిత్ షా 2014లో తన చీఫ్ సెక్రెటరీగా కూడా మొదటగా అజిత్ ధోవల్‌ను నియమించాలని భావించినట్లు తెలిపారు. ఇది ధోవల్‌పై ఉన్న అత్యధిక విశ్వాసాన్ని సూచిస్తుంది. సాధారణంగా చీఫ్ సెక్రెటరీ పదవి పరిపాలనా నైపుణ్యానికి సంబంధించినది. అయినా భద్రతా, గూఢచార రంగంలో అనుభవం ఉన్న వ్యక్తిని అలా పరిగణించడం, ఆయన సామర్థ్యం పరిపాలనా స్థాయిలోనూ విలువైనదిగా భావించబడిందని అర్థమవుతుంది.గుజరాత్‌లో వరుస బాంబు పేలుళ్లు జరిగిన సమయంలో అప్పటి ముఖ్యమంత్రి నరేంద్ర మోదీ, అమిత్ షాను పిలిచి అజిత్ ధోవల్‌ను రప్పించాలని ఆదేశించారు. కేవలం పేలుళ్లపై ఉపరితల విచారణ చేయకుండా, ఘటన

## కుట్టు మిషన్ శిక్షణ తరగతులను పర్యవేక్షించిన సర్పంచ్



**.ములుగు,ఆగష్టు8,(నవగీతం)** ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని పేరూరు గ్రామ పంచాయతీలోని రైతు వేదికను సర్పంచ్ గొడ్డె సరోజినీ దేవి మరియు వార్డు మెంబర్ శరత్ సందర్శించారు.ఈ సందర్భంగా రైతు వేదికలో బట్టలు కుట్టు మిషన్ ట్రైనింగ్ తీసుకుంటున్న మహిళలతో వారు మాట్లాడారు. వారి శిక్షణ అనుభవాలు, ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఏఈఓ ను కలిసి రైతు వేదిక పనితీరు, రైతులకు అందిస్తున్న సేవలపై చర్చించారు. రైతు వేదికలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సర్పంచ్ గొడ్డె సరోజినీ దేవి కోరారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలు గ్రామస్థాయిలో సక్రమంగా అమలయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. రైతు వేదికల ద్వారా రైతులకు వ్యవసాయ సమాచారం, ఇన్‌పుట్ సబ్సిడీలు, పంటల విక్రయం వంటి సేవలు ఒకే చోట అందుబాటులో ఉంటాయని, వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## సమస్యల సాధనకు కలిసి రావాలి




**రాయికల్ , ఆగస్టు7(నవగీతం)** పీఅర్సీ, డిఎల సాధన కోసం పీఆర్టియు టిఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 న తలపెట్టిన మహా ధర్నాకు ఉద్యోగ, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలివచ్చి. విజయవంతం చేయాలని ఆ సంఘ జిల్లా ఆనంద్ రావు పిలుపు నిచ్చారు. రాయికల్ మండలం అల్లిపూర్, ఉప్పుమడుగు అయోధ్య, రాయికల్, ఇటిక్యాల, కొత్తపేట్, మూటపల్లి తో పాటు పలు గ్రామాల్లో శుక్రవారం సభ్యత్వం నిర్వహించారు. ఆయా పాఠశాల ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఉపాధ్యాయులందరికి సైతం పాత పెన్షన్ అమలు చేయాలని కోరారు.సమస్యల పరిష్కారించడంలో జాప్యం చేయడం తగదాన్నారు.ఈ కార్యక్రమంలో పీఆర్టియు మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శి అంతడుపుల గంగారాజం, రాపర్తి నర్సయ్య,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నం రమేష్, బొమ్మ కంటి రవికుమార్,రాష్ట్ర కార్యదర్శి గాజంగి రాజేశం,లక్కడి రాజరెడ్డి,తాటిపల్లి వేణు గోపాల్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కన్నవేణి మల్లారెడ్డి,జిల్లా కార్యదర్శి దొంతి సతీష్,,ఊసకోల రాము,బాపురావు లు పాల్గొన్నారు

## తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమం



**రాయికల్, ఆగస్టు 07(ప్రతినిధి)** రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో శుక్రవారం రోజున తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ఎస్ .హెచ్. జి మహిళా సంఘాల సభ్యులను సమావేశపరిచి తల్లిపాల ప్రాముఖ్యత గూర్చి తల్లిపాల వలన కలిగే లాభాలు తల్లి బిడ్డ క్షేమం గురించి ముర్రుపాలు ప్రాముఖ్యత పాలలో ఉండే పోషకాల గురించి వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి తోట రాజేష్, అంగన్వాడి టీచర్స్ బుజ్జమ్మ, సహేరా, సుజాత,అనురాధ, రమ్య,వివోఏలు బోగ లావణ్య, రాధ,చంద రాధా,మరిపెల్లి మాధురి మరియు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## సేవ చేయడానికి లయన్స్ క్లబ్ ఒక చక్కని వేదిక



**రాయికల్ ,ఆగస్టు 7 (నవగీతం)** సేవ చేయడానికి లయన్స్ క్లబ్ ఒక చక్కని వేదిక అని మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ అన్నారు అన్నారు.శుక్రవారం రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్ రేకుర్తి కంటి హాస్పిటల్ వైద్యులచే కంటి వైద్య శిబిరం రాయికల్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు.ఉచిత కంటి వైద్య శిబిరంలో 127 మందికి కంటి పరీక్షలు చేయగా 54మందిని ఆపరేషన్ కోసం గుర్తించి రేకుర్తి కంటి హాస్పిటల్ కు వైద్యతో సహా తరలి వెళ్లారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.లయన్స్ క్లబ్ సుమారు 3549 మందికి కంటి ఆపరేషన్లతో పాటుగా మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్,లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్,కోశాధికారి సుధవేణి మురళి,చార్టర్డ్ ప్రెసిడెంట్ మోర హన్మాండ్లు, టెక్నీషియన్ ప్రభాకర్,కౌన్సిలర్ పుర్రె శ్రీధర్,క్లబ్ సభ్యులు బత్తిని భూమయ్య, మ్యాకల రమేష్,మచ్చ శేఖర్,కొమ్ముల ఆదిరెడ్డి,దాసరి గంగాధర్,కట్ల నర్సయ్య,కుర్మ సుదర్శన్ రెడ్డి,నిమ్మల వెంకట్ రెడ్డి,గంట్యాల ప్రవీణ్,మండలోజు శ్రీనివాస్,ఏలిగేటి అనిల్,వాసం రాజేందర్,పులి రమేష్,అశోక్,సత్యనారాయణ,గ్రామీణ వైద్యులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నవగీతం
తెలుగు దినపత్రిక

శనివారం
8 ఆగస్టు 2026

# చొప్పదండి రైతాంగానికి మరో శుభవార్త..!

ఫలించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృషి
నారాయణపూర్ చెరువు అభివృద్ధికి రూ.20 కోట్లు విడుదల
భూసేకరణ కోసం మరో ముందడుగు..
బండ్ విస్తరణకు ప్రభుత్వ ఆమోదం

**కరీంనగర్, ఆగస్టు 7,(నవగీతం)** చొప్పదండి నియోజకవర్గ రైతాంగానికి తెలంగాణ ప్రభుత్వం మరో శుభవార్త అందించింది. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిధిలోని నారాయణపూర్ చెరువు అభివృద్ధి, బండ్ విస్తరణ పనులకు కీలకమైన భూసేకరణ కోసం ప్రభుత్వం రూ.20 కోట్ల నిధులను విడుదల చేసింది. ఈ నిధుల విడుదలతో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న నారాయణపూర్ చెరువు అభివృద్ధి పనులు మరింత వేగవంతం కానున్నాయి. ముఖ్యంగా బండ్ విస్తరణ, గ్రావిటీ కాలువ నిర్మాణం, చెరువుల ఆధునికీకరణ పనులకు వేగం చేకూరనుంది. ఈ నిధుల మంజూరుతో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేసిన నిరంతర కృషి ఫలించింది. ఎస్‌వైపీ స్టేజ్--××, ఫేజ్--× కింద అమలవుతున్న గంగాధర--వేములవాడ--స్తంభంపల్లి సాగునీటి ప్రాజెక్టులో భాగంగా ఈ నిధులను వినియోగించనున్నారు. భూ సేకరణ కోసం ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. నారాయణపూర్ చెరువు బండ్ విస్తరణ, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే పనులు, గ్రావిటీ కాలువ నిర్మాణం, అనుబంధ చెరువుల అప్‌గ్రేడేషన్, కాలువల బలోపేతం వంటి పనులు చేపట్టనున్నారు. వీటితో పాటు గంగాధర, స్తంభంపల్లి చెరువుల అప్‌గ్రేడేషన్ పనులు కూడా వేగవంతం కానున్నాయి. దీంతో వర్షాకాలంలో వచ్చే నీటిని సమర్థంగా నిల్వ చేసి అవసరమైన సమయంలో రైతులకు సాగునీరు అందించే అవకాశం మరింత మెరుగుపడనుంది. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిధిలోని నారాయణపూర్ ట్యాంక్ బండ్ నిర్మాణానికి అవసరమైన 35 ఎకరాల భూసేకరణ కోసం ప్రభుత్వం రూ.20.00 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ భూసేకరణకు సంబంధించి ఇప్పటికే ప్రాథమిక నోటిఫికేషన్ జారీ అయింది. త్వరలోనే మండలంలోని భూసేకరణ డిక్లరేషన్ సమర్పించనున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా చొప్పదండి నియోజకవర్గంలోని గంగాధర, బోయిన్‌పల్లి, కొడిమ్యాల, మల్యాల ప్రాంతాల రైతులకు ప్రధానంగా సాగునీటి లబ్ధి చేకూరనుంది. నారాయణపూర్ చెరువు కింద 49,500 ఎకరాల ప్రత్యక్ష ఆయకట్టుకు, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కింద మరో 1.00 లక్ష ఎకరాల ఆయకట్టుకు ఈ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందనుంది. ప్రాజెక్టు పూర్తయిన తర్వాత వేలాది ఎకరాల ఆయకట్టు భూములకు స్థిరమైన సాగునీటి సౌకర్యం కలగనుంది. భూగర్భ జలమట్టం గణనీయంగా పెరగడంతో బోర్లు, బావుల్లో నీటి లభ్యత మెరుగుపడనుంది. రైతులు ఒకే పంటకు పరిమితం కాకుండా రెండో పంట సాగు చేసే అవకాశాలు పెరగడంతో పాటు వ్యవసాయ ఉత్పాదకత, రైతుల ఆదాయం కూడా పెరిగే అవకాశం ఉంది. వర్షపు నీటిని సమర్థంగా వినియోగించడం ద్వారా నీటి వృథాను తగ్గించి గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యకు కూడా ఉపశమనం కలగనుంది. ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి రంగాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ముందుకు సాగుతోందన్నారు. రైతులకు శాశ్వత సాగునీటి వసతి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, చొప్పదండి నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు నీరు అందించేలా మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు తన కృషి కొనసాగుతుందని తెలిపారు. నారాయణపూర్ చెరువు అభివృద్ధిలో భాగంగా భూసేకరణ కోసం రూ.20 కోట్ల నిధులను మంజూరు చేయడం హర్షణీయమన్నారు. ఈ నిధుల విడుదలకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఎమ్మెల్యే హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాజెక్టు రైతాంగ అభ్యున్నతికి, ప్రాంతీయ వ్యవసాయాభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. రూ.20 కోట్ల నిధులతో నారాయణపూర్ చెరువు బండ్ విస్తరణ, గ్రావిటీ కాలువ నిర్మాణం, చెరువుల ఆధునికీకరణ పనులు వేగంగా పూర్తికానుండగా, నీటి నిల్వ సామర్థ్యం పెరగడం, వేలాది ఎకరాలకు సాగునీటి భరోసా కల్పించడం, భూగర్భ జలాల పెరుగుదల, వ్యవసాయాభివృద్ధికి మహర్దశ పట్టనుంది. దీంతోపాటు బహుముఖ ప్రయోజనాలు చొప్పదండి నియోజకవర్గానికి అందనున్నాయి.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి - జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత

**జగిత్యాల, ఆగస్టు7,(నవగీతం)** జగిత్యాల జిల్లాలో ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో ఆగస్టు 15న నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సమన్వయ సమావేశంలో ఏర్పాట్ల పైశాఖల వారీగా సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహణ ఏర్పాట్ల పై ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను నిర్దేశిత గడువులో పూర్తి చేసి ఎలాంటి లోపాలకు తావులేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. వేడుకల ప్రాంగణంలో ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర్య సమరయోధులు, విశిష్ట అతిథులు, అధికారులు, విద్యార్థులు, ప్రజలు సౌకర్యవంతంగా పాల్గొనేలా కూర్చోవడానికి తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వేదిక, జాతీయ పతాకావిష్కరణ, పరేడ్, ముఖ్య అతిథి సందేశం, సాంస్కృతిక కార్యక్రమాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, అత్యవసర వైద్య సేవలు, అగ్నిమాపక భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాల్లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసేలా వివిధ శాఖల ఆధ్వర్యంలో ఆకర్షణీయమైన ప్రదర్శన శకటాలు (టేబ్లోలు), అవగాహన స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి శాఖ తమ విభాగం అమలు చేస్తున్న వినూత్న కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల ఫలితాలు ప్రతిబింబించేలా శకటాలు, ప్రదర్శనలు రూపొందించాలని తెలిపారు. అలాగే ఉత్తమ ప్రదర్శనలు, వినూత్న శకటాలు, ఆకర్షణీయమైన స్టాల్స్ ద్వారా ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు సమర్థవంతంగా తెలియజేసేలా



అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. వేడుకల నిర్వహణలో పాల్గొనే ప్రతి శాఖ అధికారి తమ బాధ్యతలను పూర్తి నిబద్ధతతో నిర్వర్తించి స్వాతంత్ర్య దినోత్సవాన్ని జిల్లాకు ఆదర్శంగా నిలిచేలా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో 'నో టాలరెన్స్' జోన్లు.. ట్రాఫిక్ రద్దీకి చెక్

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి శాశ్వత పరిష్కారం చూపే దిశగా అధికారులు కీలక చర్యలకు శ్రీకారం చుట్టారు. ప్రధాన రహదారులపై ఇష్టారాజ్యంగా వాహనాలను నిలిపివేయడాన్ని అరికట్టేందుకు నగరంలోని అత్యంత రద్దీ ప్రాంతాలను నో టాలరెన్స్ జోన్లుగా ప్రకటించే ప్రతిపాదనను ముందుకు తీసుకొచ్చారు. ఈ జోన్లలో రహదారులపై వాహనాలు నిలిపితే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులు, మున్సిపల్ అధికారులు నిర్ణయించారు. ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించే అక్రమ పార్కింగ్‌ను పూర్తిగా నియంత్రించడం ద్వారా నగరంలో వాహనాల రాకపోకలను వేగవంతం చేయడమే ఈ నిర్ణయం వెనుక ప్రధాన ఉద్దేశంగా అధికారులు పేర్కొంటున్నారు. పురపాలక శాఖ ఆదేశాల మేరకు బుధవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ ఆర్వీ కర్ణన్ అధ్యక్షతన హైదరాబాద్ యూనిఫైడ్ మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ (హుమ్టా) వర్కింగ్ గ్రూప్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నగర ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్, హుమ్టా ఎండీ బి. జీవన్‌బాబు, జీహెచ్ఎంసీ, సీఎంసీ, ఎంఎంసీ పరిధిలోని జోనల్ అధికారులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నగర ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు అమలు చేయాల్సిన పలు ప్రణాళికలపై విస్తృతంగా చర్చించారు. ట్రాఫిక్ నిర్వహణలో భాగంగా రద్దీ ప్రాంతాల్లో ఆధునిక పార్కింగ్ సదుపాయాలను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. చార్మినార్ బస్టాండ్ వద్ద నిర్మిస్తున్న మల్టీలెవల్ పార్కింగ్ కాంప్లెక్స్ తరహాలో నెక్లెస్ రోడ్‌తో పాటు ఇతర రద్దీ ప్రాంతాల్లో కూడా పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ విధానంలో మల్టీలెవల్ పార్కింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణానికి అనువైన స్థలాలను గుర్తించాలని సూచించారు. దీంతో రహదారులపై అక్రమ పార్కింగ్ తగ్గి ట్రాఫిక్ ప్రవాహం మెరుగుపడుతుందని అధికారులు భావిస్తున్నారు. పాదచారుల భద్రతకు కూడా ప్రాధాన్యం ఇస్తూ పలు కొత్త ప్రతిపాదనలు చేశారు. ఆరాంఘర్ చౌరస్తాలో స్కైవాక్నిర్మించడంతో పాటు బండ్లగూడ ఆరె మైసమ్మ దేవాలయం వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించనున్నారు. అత్తాపూర్ నుంచి ఆరాంఘర్ వరకు రహదారిని విస్తరించి సర్వీస్ రోడ్లను అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు. అలాగే మెహిదీపట్నం నుంచి పంజాగుట్ట మీదుగా కూకట్‌పల్లి వరకు, మరోవైపు నానల్‌నగర్ నుంచి టోలిచౌకి వరకు రహదారి ఆక్రమణలను తొలగించి పాదచారుల కోసం నిరంతర కాలిబాటలను అభివృద్ధి చేయాలని ప్రతిపాదించారు. ట్రాఫిక్ ప్రమాదాలకు కారణమవుతున్న సమస్యాత్మక యూటర్న్‌ల వద్ద ప్రత్యేక బారికేడ్లు, డివైడర్లను ఏర్పాటు చేసి వాహనాల కదలికలను క్రమబద్ధీకరించనున్నారు. ఉప్పల్ కూడలిలో ఏర్పాటు చేసిన నమూనా తరహాలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వద్ద కూడా స్కైవాక్ లేదా ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించే అవకాశాలను పరిశీలిస్తున్నారు. అదేవిధంగా ప్రతి ప్రధాన రహదారిపై కంట్రోల్డ్ ఆన్-స్ట్రీట్ పార్కింగ్ సదుపాయాలను కల్పించడం ద్వారా పార్కింగ్‌ను తగ్గించాలని అధికారులు భావిస్తున్నారు. నగర మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా రద్దీ కూడళ్లలో ఉన్న 11 కేవీ, 33 కేవీ విద్యుత్ లైన్లను దశలవారీగా భూగర్భ కేబుళ్లుగా మార్చే ప్రతిపాదన కూడా సమావేశంలో చర్చకు వచ్చింది. రహదారి విస్తరణ, పాదచారుల సౌకర్యాలు, పార్కింగ్ నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ చర్యలను సమన్వయంతో అమలు చేస్తే హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గుతాయని అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ ప్రతిపాదనలకు తుది ఆమోదం లభించిన తర్వాత దశలవారీగా అమలు చేపట్టే అవకాశముంది.

## లడ్డూ వేలంలో రూ.51 లక్షలు పెట్టుబడి చివరకు రూ. 3.45 కోట్లు కొట్టేసిన గణేష్

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని మైహోం భుజలో నివసించే కొండపల్లి గణేష్ అనే వ్యక్తి చేసిన మోసం వెలుగులోకి వచ్చింది. వినాయకుడి లడ్డూని పెట్టుబడిగా పెట్టి కోట్లలో కొల్లగొట్టాడు. ఇప్పుడు ఆయనపై కేసు నమోదు చేసిన పోలీసులు పరారీలో ఉన్న అతని కోసం గాలిస్తున్నారు. డబ్బులు పోగొట్టుకున్న బాధితులు లబోదిబోమంటున్నారు. గతేడాది సెప్టెంబరులో గణేష్ ఉత్సవాల్లో గణేష్ అనే వ్యక్తి ఏకంగా రూ.51 లక్షలకు లడ్డూను దక్కించుకున్నాడు. అప్పట్లో ఈ విషయం సంచలనంగా మారింది. ఆ స్థాయిలో లడ్డూని వేలంలో కొనుగోలు చేసిన వ్యక్తి బాగా రిచ్ అనే టాక్ అన్ని మీడియాల్లో వచ్చింది. గణేష్ కూడా ఆ స్థాయిలో బిల్డప్ ఇచ్చాడు. లక్షల పెట్టి వేలం కొన్న లడ్డూను రిచ్‌మ్యాన్ బిల్డప్‌తో ఆ అపార్ట్‌మెంట్లలో ఉన్న అందరికీ ఆ లడ్డూ ప్రసాదాన్ని పంచాడు. గణేష్ అదంతా ప్లాన్ ప్రకారమే చేస్తున్నారని కాలం గడిచే వరకు ఎవరికీ అర్థం కాలేదు. అందరితో కలిసికట్టుగా ఉంటూ తిరుగుతా ఉంటే మంచి ఫ్యామిలీ అనుకున్నారు. ఇలా ప్రసాదం పంచడంతో అందరిలో మంచి వ్యక్తిగా గుర్తింపు పొందాడు. ఒకరి తర్వాత ఒకరు పరిచయం అయ్యారు. అలానే బోయిన్‌పల్లి కిరణ్ ద్వారా అక్కడ ఉండే సిల్వియా, ఆమె భర్త శ్రీనివాసరెడ్డి పరిచయం అయ్యారు. మాటల్లో తమకు మంచి వ్యాపారం ఉందని అందులో పెట్టుబడి పెట్టిన వారికి ఆరు శాతం లాభం ఇస్తున్నామని చెప్పాడు. అందరూ మంచి వ్యక్తి అని చెబుతున్నారు. అంతేకాకుండా లక్షలు పెట్టి గణేష్ లడ్డూని కొన్నాడు. దీంతో చాలా మందికి ఆయనపై గట్టి నమ్మకం ఏర్పడింది. అదే నమ్మకంతో గణేష్ చెప్పే మాటలను నమ్మేశారు. వ్యాపారాలు ఉన్నాయంటే వెనకా ముందు ఆరా తీయలేదు. లాభాలు వస్తున్నాయంటే క్రెడిబిలిటీని బేస్ చేసుకొని ఒక్కక్కరు లక్షలు ఆయనకు అందజేశారు. సిల్వియా, శ్రీనివాస్ రెడ్డి దంపతులే 30 లక్షలకుపైగా సమర్పించుకున్నారు. ఒకరిద్దరు కాదు ఐదారుగురు ఇలానే డబ్బులు ఇచ్చేశారు.

## శాతవాహనలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

-ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలి
-ఆచార్య సతీష్ కుమార్

**కరీంనగర్ :** స్థానిక కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయంలోని ఎస్సి ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో "ప్రపంచ ఆదివాసీ దినోత్సవ" వేడుకలు శుక్రవారం రోజున ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియంలో అత్యంత వైభవంగా జరిగాయి. సెల్ డైరెక్టర్, ఆర్ట్స్ లా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. పద్మావతి అధ్యక్షతన అమరవీరులు, గిరిజన పోరాట యోధులు కొమురం భీమ్, రాంజీ గోండ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి మాట్లాడుతూ గిరిజన సంస్కృతి, భాషలు, ఆచారాలను కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజంపై ఉందని, విద్యార్థులు వారి పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథిగా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ పెద్దపల్లి మాట్లాడుతూ ప్రకృతి పరిరక్షణలో, సాంప్రదాయ విజ్ఞానాన్ని కాపాడటంలో ఆదివాసీల పాత్ర అమూల్యమైనదని, గిరిజన విద్యార్థులకు ఉన్నత విద్య, పరిశోధనలు, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించినప్పుడే నిజమైన సామాజిక వికాసం సాధ్యమవుతుందని

## ఒడ్డెర కాలని పాఠశాలలో బోరు బావికి భూమి పూజ




**మల్లాపూర్,ఆగస్టు7,(నవగీతం)** మల్లాపూర్ మండల కేంద్రం లో ఒడ్డెర కాలనీ పాఠశాలలో మంచినీటి సమస్యతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని భావించి జువ్వాడి కృష్ణారావు సహకారం తో గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో బోరుబావి కి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసారు. ఈ కార్యక్రమం లో మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, ఉప సర్పంచ్ గడ్డం సోమరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.శృతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాట్ల సోమయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పూంద్ర శ్రీనివాస్ రెడ్డి,నాయకులు సిరిపురం రవీందర్, కోటగిరి ఆనంద్ గౌడ్,మరిపెల్లి మల్లయ్య, పెరుమాండ్ల రాజేందర్ గౌడ్,వార్డు సభ్యులు ఏనుగు లక్ష్మి,అరికుప్పల చిన్న రాజం,ముష్కరి రమేష్, భుక్యా శేఖర్, ముత్యాల గంగా రాజం,అల్లె చంద్రయ్య, కదుర్క రాజేందర్, నరసయ్య ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌నినో ప్రభావంతో నీటి సంక్షోభం తీవ్రం కానుంది..

వరిసాగు మానుకుని ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోండి : జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్




**జగిత్యాల, ఆగస్టు7,(నవగీతం)** ఆగస్టు, సెప్టెంబర్ నెలలో ఎల్‌నినో ప్రభావం మరింత తీవ్రంగా ఉండే అవకాశం ఉందని వాతావరణ అంచనాలు సూచిస్తున్నాయి. ఈ పరిస్థితుల కారణంగా వర్షపాతం తగ్గడంతో పాటు వర్షాల మధ్య సుదీర్ఘ విరామాలు ఏర్పడి, చెరువుల్లో నీటి నిల్వలు మరియు భూగర్భ జలాల మట్టాలు గణనీయంగా తగ్గిపోయే అవకాశం ఉంది. జిల్లాలోని మొత్తం1,010 చెరువులలో కేవలం 268 చెరువులు మాత్రమే ప్రస్తుతం నిండి ఉన్నాయి. ప్రస్తుతం ఉన్ననీటి నిల్వలు కూడా మొత్తం సాగు అవసరాలను తీర్చేందుకు సరిపోవని అంచనా. అదేవిధంగా, గత ఏడాదితో పోలిస్తే జిల్లాలో భూగర్భ జలాల మట్టం ఇప్పటికే సగటున 1.12 మీటర్లు తగ్గింది. ఆగస్టు, సెప్టెంబర్నెలల్లో ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం మరింత తగ్గితే భూగర్భజలాల మట్టాలు ఇంకా దిగజారే అవకాశం ఉంది. అదేవిధంగా, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు లో అందుబాటులో ఉన్న నీటిని తాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడే అవకాశం ఉన్నందున, వరిసాగుకు నీటి సరఫరాపై పూర్తిస్థాయిలో ఆధారపడే పరిస్థితి లేదు. ఈనేపథ్యంలో రైతులు ప్రస్తుతం లేదా ఇకపై కొత్తగా వరినాట్లు వేయడం, వరి సాగువిస్తీర్ణాన్నిపెంచడం పూర్తిగా నివారించాలని రైతులకు సూచన. అందువల్ల రైతులు వ్యవసాయశాఖ సూచించిన తక్కువ నీటి అవసరం కలిగి నప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని కోరనైనది. ముఖ్యంగా కందులు, పెసర, మినుములు, ఆముదం, జొన్న, సజ్జలు,మొక్కజొన్న (తగినతేమఉన్నప్రాంతాల్లోమాత్రమే)ఇతర తక్కువ నీటి అవసరం కలిగిన పంటలను ఎంచుకోవాలనిసూచించారు. ప్రత్యామ్నాయ పంటల ఎంపిక, విత్తనాల లభ్యత మరియు సాంకేతిక సూచనల కోసం రైతులు తమ పరిధిలోని వ్యవసాయ అధికారులను సంప్రదించగలరు.

## బరి తెగించిన విద్యాసంస్థలు

**హైదరాబాద్ :** ఇది మామూలు మోసం కాదు. వాళ్ల మామూలు వ్యక్తులు కాదు. చేసిన పన్నాగం అంతకుమించిన స్థాయిలో ఉంది. వాళ్ళు ఏకంగా హైడ్రా రంగనాథ్ కే టోపీ పెట్టారు. హైదరాబాద్ నగరంలో ఆక్రమణలు లేకుండా చూడాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా అనే వ్యవస్థను ఏర్పాటు చేసింది.. దీని ద్వారా చెరువులను.. కుంటలను.. నాలాలాను కాపాడే ప్రయత్నం చేస్తోంది. ఈ నేపథ్యంలో హైడ్రా వ్యవస్థ అత్యంత దూకుడుగా పని చేస్తోంది. ఇది మామూలు మోసం కాదు. వాళ్ల మామూలు వ్యక్తులు కాదు. చేసిన పన్నాగం అంతకుమించిన స్థాయిలో ఉంది. వాళ్ళు ఏకంగా హైడ్రా రంగనాథ్ కే టోపీ పెట్టారు. హైదరాబాద్ నగరంలో ఆక్రమణలు లేకుండా చూడాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా అనే వ్యవస్థను ఏర్పాటు చేసింది.. దీని ద్వారా చెరువులను.. కుంటలను.. నాలాలాను కాపాడే ప్రయత్నం చేస్తోంది. ఈ నేపథ్యంలో హైడ్రా వ్యవస్థ అత్యంత దూకుడుగా పని చేస్తోంది. హైడ్రా కమిషనర్ గా రంగనాథ్ ఆక్రమణల విషయంలో ఉక్కు పాదం మోపుతున్నారు. ఏ మాత్రం దాన్ని కడుగు వేయకుండా ఆక్రమణలను పడగొడుతున్నారు. చెరువులను కాపాడుతున్నారు. ప్రకృతి వనరులను సంరక్షిస్తున్నారు. హైడ్రా రంగనాథ్ చేస్తున్న మంచి పనులను కొంతమంది జీర్ణించుకోలేకపోతున్నారు. అక్రమార్కులు కోర్టులలో పిటిషన్లు దాఖలు చేసి.. ఆయన కాళ్లల్లో కట్టెలు పెడుతున్నారు. ప్రభుత్వ లక్ష్యం మీద నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారు. అక్రమార్కుల వ్యవహార శైలి ఇలా ఉంటే.. కార్పొరేట్ కాలేజీ నిర్వాహకుల తీరు మరో విధంగా ఉంది. వీరు ఏకంగా ఫైర్ ఎన్‌ఓసిపై రంగనాథ్ కే టోపీ పెట్టారు. సంతకాలు ఫోర్జరీ చేశారు. ఏకంగా ఇంటర్ బోర్డుకు సబ్మిట్ చేశారు. అధికారులు సంతకం ఫోర్జరీ జరిగిందని విచారణలో గుర్తించారు. ఆ ఎనిమిది కాలేజీలకు సంబంధించిన గుర్తింపును రద్దు చేయాలని ఇంటర్ బోర్డుకు ఇప్పటికే ఫిర్యాదు అందింది. హైడ్రా అడిషనల్ డైరెక్టర్ 8 కాలేజీ ల మీద లేక్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

బర్కత్పురా ప్రాంతానికి చెందిన హైందవి జూనియర్ కాలేజీ.. ఎస్ ఆర్ నగర్ కు చెందిన రేసోనన్స్ జూనియర్ కాలేజీ.. మెహదీపట్నం కి చెందిన ప్రియాంక జూనియర్ కాలేజీ.. విద్యానగర్ ప్రాంతానికి చెందిన మదర్స్ గర్ల్స్ జూనియర్ కాలేజీ.. చాంద్రాయణ గుట్ట ప్రాంతానికి చెందిన శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ.. చిక్కడపల్లికి చెందిన న్యూ ఎరా కాలేజీ.. శివరాంపల్లికి చెందిన షాహీన్ జూనియర్ కాలేజీ.. తెల్లాపూర్ ప్రాంతానికి చెందిన వశిష్ట జూనియర్ కాలేజీ నిర్వాహకుల మీద పోలీసులు కేసు నమోదు చేశారు. ఇంకా 60 కాలేజీల ఎన్‌ఓసి లను కూడా స్క్రూటినీ చేస్తున్నట్టు పోలీసు అధికారులు ప్రకటించారు. హైదరాబాద్ నగరంలో ఫైర్ ఎన్‌ఓసి జారీ చేసే విషయంలో హైడ్రా అత్యంత కఠినంగా వ్యవహరిస్తోంది. అన్ని నిబంధనలు పాటించిన కాలేజీలకు మాత్రమే ఎన్వోసీ ఇస్తోంది.

Printed Published, Owned by PEMBI MAHENDHAR Printed at Saketh Publications, 312. Trinetra Complex, Sangareddy, Telangana 502001.
Published from 11-65/49, PEDDAMMAWADA, MALLAPUR, JAGITIAL, TELANGANA - 505331. PH: 9912484184.
Email : navageetamnews@gmail.com PRGI.NO:TGTEL/26/A2002. EDITOR: PEMBI MAHENDHAR.